



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
మంగళవారం | 10 జూన్ 2025








# అట్టహాసంగా సీతారామయ్య పట్టాభిషేకం

- ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్ సమక్షంలో పిడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ప్రమాణ స్వీకారం
- తరలివచ్చిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, రైతులు, అభిమానులు
- పిడిసిసి బ్యాంకుకు పూర్వ వైభవం తీసుకొస్తా: ఛైర్మన్ సీతారామయ్య
- బ్యాంకు పురోగాభివృద్ధికి సహకరిస్తా: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్
- రైతుల అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పిడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. సోమవారం ఒంగోలులోని బ్యాంకులోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం వేడుకగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు, రైతులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో విచ్చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌లు సీతారామయ్య చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వారితో పాటు లైవ్ స్టాక్ సొసైటి ఛైర్మన్ షేక్



రియాజ్, మేయర్ గంగాడ సుజాత, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీతారామయ్యకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సభలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ మంచి మనసున్న మనిషి సీతారామయ్య అని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన వ్యక్తి ఇలాంటి పదవిలో ఉండటం రైతులందరికి న్యాయం జరుగుతోం దన్నారు. నిర్వీర్యమైన పిడిసిసి బ్యాంకు పుర్వవైభవానికి కృషి చేయాలని సూచించారు. వైద్య వృత్తిలో ఉంటూనే తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారు. ఎన్నికలు

మిగతా 3లో

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

సాయిబాబా సెంట్రల్ స్కూల్‌లో జరిగిన 'షైనింగ్ స్టార్స్'లో కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్

ప్రతిభ గల విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్, నగదు పురస్కారాలు ప్రదానం




3 లో...

## వైసిపి జుగుప్సాకర వ్యాఖ్యలు పతనానికి పరాకాష్ట

**వైసీపీని, సాక్షి మీడియాను మూసేసే రోజులు దగ్గర పడ్డాయి**

**మీడియాతో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

సూర్యప్రతినిధి, ఒంగోలు

వైసీపీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి చీకట్లోకి తొక్కినా ఆ పార్టీ నేతల తీరు మారలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. సోమవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నాయకులకు మహిళలంటే మొదటి నుంచి చిన్నచూపు ఉందన్నారు. మహిళల్ని వైసీపీ నాయకులు కించపర్చేలా మాట్లాడుతుంటే నాడు సాక్షాత్తూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్ ఖండించకపోగా సమర్ధించారని దుయ్యబట్టారు. ఇప్పుడు మీడియాలో మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన వారిని వెనకేసుకొస్తారా అని ప్రశ్నించారు. నాడు అమరావతితో

మిగతా 3లో

## వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలి

- ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- నియోజకవర్గాల అభివృద్ధే లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్లు రూపొందించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : వినూత్న ఆలోచనలను అమలు చేసే అవకాశం మీ చేతుల్లోనే ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో స్మార్ట్ వర్క్ చేయటం ద్వారా నియోజకవర్గాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. నియోజక వర్గాలు, జిల్లాల అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ల రూపకల్పనపై సోమవారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



ప్రకాశం భవన్ నుంచి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, మేయర్ గంగాడ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పి-4, రాజధాని అమరావతి, పోలవరం, పరిశ్రమలు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం, నిధుల మళ్లింపు వలన గత ప్రభుత్వంలో స్తంభించిన కేంద్ర ప్రభుత్వ పథకాలను స్ట్రీమ్ లైన్ చేశామని చెప్పారు. ఎన్నికల

మిగతా 3లో



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## పిజిఆర్ఎస్ నిర్వహించిన ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: ప్రజల చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జూన్ 9న సోమవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిర్వహించారు. కుటుంబ సమస్యలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, భూ వివాదాలు ఇతర పలు రకాల సమస్యలను చెప్పుకోవడానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి అర్జీ దారులు వచ్చారు. ఎస్పీ వారితో ముఖాముఖీ మాట్లాడి సమస్యల ను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీలపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించి బాధితు లకు న్యాయం చేస్తామని ఎస్పీ ప్రజలకు భరోసా కల్పించారు. మొత్తం 36 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్. ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒత్తిడి ఆందోళన యోగాతో దూరం: ఎంపిడివో




చెరుకుపల్లి, మేజర్ న్యూస్: ఉద్యోగరీత్యా ఒత్తిడికి లోనయ్యే అధికారులకు యోగా ఎంతో అవసరమని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మండల అధికారులు యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నెల రోజులు పాటు జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన అన్నారు. యోగాతో మానసికంగా, ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారు. యోగా ఒక మతానికి చెందినది కాదు మన పూర్వీకులు కనిపెట్టిన గొప్ప ప్రక్రియ యోగా ఇప్పుడు దేశ సరిహద్దులు దాటుతుందన్నారు. ఆరోగ్యకరమైన రాష్ట్రంగా కలిగి ఉండాలని ప్రభుత్వ లక్ష్యం కనుక ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ పద్మావతి, డి ఎల్ పి ఓ శ్రీనివాసన్, పంచాయతీ కార్యదర్శి విజయబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పత్రాలు లేని వాహనాలకు భారీ జరిమానా



కొల్లూరు, మేజర్‌న్యూస్: సరియైన పత్రాలు లేని ట్రాక్టర్లకు జరిమానా విధించినట్లు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ అంకమ్మరావు సోమవారం తెలిపారు. ఆయన కొల్లూరులో మాట్లాడుతూ సరైన పత్రాలు, ఫిట్నెస్ లేకుండా వాహనాలు నడపరాదని మైనర్లు వాహనాలు నడిపినచో అట్టి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారుఆటోలలో పరిమితి కి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ఇసుక ట్రాక్టర్లు లారీల పై టార్పాలని పట్టాలను వేయాలన్నారు. వాహనం నడిపే వారికి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని అన్నారు లైసెన్స్ లేనిచో అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## 12న జీవిత భాగస్వామి నూతన పెన్షన్ పంపిణీ

సూర్యా ప్రతినిధి బాపట్ల: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా జిల్లాకు 2,717 జీవిత భాగస్వామి పెన్షన్లు మంజూరైనాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా జీవిత భాగస్వామి పెన్షన్ల నగదును ఈనెల 12వ తేదీన లబ్ధిదారులకు అందజేయబడతాయని ఆయన తెలిపారు. పెన్షన్ కింద ఒక్కొక్కరికి 4 వేల రూపాయలు చొప్పున అందించబడుతుందని ఆయన తెలిపారు. జిల్లాకు మంజూరైన జీవిత భాగస్వామి పెన్షన్లకు రూ.1,8,68,000/- ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ మొత్తమును ఈనెల 11వ తేదీ సాయంత్రం నాటికీ బ్యాంకుల నుండి ఉపసంహరించి అందుబాటులో ఉంచుకోవాలని ఆయా మండల ఎంపీడీవోలకు తెలిపారు. పింఛన్ల పంపిణీలో సిబ్బంది ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# రాష్ట్ర అభివృద్ధికి స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటరీకి శ్రీకారం





సూర్యా ప్రతినిధి బాపట్ల: రాష్ట్ర అభివృద్ధి కోసం స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంటరీకి శ్రీకారం చుట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల స్వర్ణాంధ్ర 2047 డిస్టిక్స్ విజన్ ప్లాన్ యూనిట్స్ లను వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ఆయన అన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ 2.0 ను అమలు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికంలేని సమాజాన్ని నిర్మించడానికి ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడానికి పి 4 పథకం ద్వారా చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇంధన వనరులను సమర్ధవంతంగా వినియోగించుకొని గ్రీన్ ఎనర్జీ ధరను తగ్గించుకోవడానికి చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ చేయడానికి సిద్ధంగా ఉన్న ట్లు సీఎం అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం సచివాలయంతో అనుసంధానం చేసి అభివృద్ధి పనులు చేపడానికి చర్యలు తీసుకుపోతున్నట్లు అన్నారు. రాష్ట్రంలో 450 సేవలను ప్రజలకు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రాబోయే రెండు నెలల్లో అందుబాటు లోకి రాబోతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డీఎంహెచ్ఓ విజయమ్మ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్. ఇ అనంత రాజు, ఆర్డీవో గ్లోరియా జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం




నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ మానసికంగా, ఆరోగ్యంగా, దృఢంగా ఉండాలంటే యోగా తప్పని సరి అని పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు తెలియజేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం నిజాంపట్నం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ నిత్యం ఉద్యోగ రీత్యా ఒత్తిడికి లోనయ్యే అధికారులకు యోగా ఎంతో అవసరం అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల రోజుల పాటు జరిగే ఈ యోగేంద్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగాను నిత్య కృత్యం చేసుకోవాలని ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. యోగాను పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి సంపద యోగ ఒక మతానికి చెందినది కాదు మన పూర్వీకులు కనిపెట్టిన ఒక గొప్ప యోగ ప్రక్రియ ఇప్పుడు దేశ సరిహద్దులు దాటిందన్నారు. ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన, రాష్ట్రంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో యోగ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా పోలేరమ్మ, సచివాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 11న దేవాలయాల భూముల కౌలు వేలం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయం, శ్రీ విఠలేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన భూములకు సంబంధించి కౌలు లీజు హక్కు బహిరంగ వేలం ఈనెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు దేవాలయాల మేనేజర్ ఎం శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం లో మూడు దేవాలయాలకు చెందిన భూముల వేలం ఉదయం గం 10ల నుండి మధ్యాహ్నం రెండు గంటలవరకు నిర్వహించడం జరుగు తుందన్నారు. 2025- 2026,2027-2028 సంవత్సరం వరకు అనగా మూడు సంవత్సరముల పాటు కవులు చేసుకునే హక్కును క్యాష్ మక్తా కౌలుగా లీజు బహిరంగ వేలం వేయబ డుతుందని ఆయన తెలిపారు. హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆమోదం ఉత్తర్వులకు లోబడి పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం కు చెందిన య 4 ల 60 సెంట్లు,శ్రీ విఠలేశ్వర స్వామి వారి దేవస్థానం కు చెందిన య 7ల 69 సెంట్లు మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంకు చెందిన య 3 ల 75 సెంట్లు భూమిని బహి రంగ వేలం వేయనున్నట్లు మేనేజర్ తెలిపారు.

## ఎలివేట్ ఏఐ శిక్షణా సంస్థ వార్షికోత్సవ వేడుకల్లో తాంద్ర




బాపట్ల మేజర్ న్యూస్: ఎలివేట్ ఏఐ శిక్షణ సంస్థ బాపట్ల పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా మంచి పేరు పొందడం విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దంలో ప్రావీణ్యత పొంది ఉండటం సంతోషిదాయకమని కొనియా డారు ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైని కుల సంక్షేమ సంఘం అధ్య క్షులు తాంద్ర సాం బశివరావు. సోమ వారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఎలివేట్ ఏఐ శిక్షణ సంస్థ సమ్మర్ క్యాంప్ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దేశ రక్షణ గురించి రక్షణ రంగంలో యువతకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు గురించి తాంద్ర వివరిం చారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన తాంద్ర సాంబశివరావు, బాపట్ల మాజీ సైనికుల సం ఘం అధ్యక్షులు పుట్ట ఆదిశేషరెడ్డి, జనరల్ సెక్ర టరీ షేక్ మోహినిద్దీన్, జాయింట్ సెక్రెటరీ డేటా సారథి, ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆ ర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావులను ఎలివేట్ ఏఐ శిక్షణ సంస్థ అధినేత ప్రియాంక దృశ్యాల వాళ్ళతో పుష్పగు చ్చాలతో సన్మానించి మొమెంటల్ అందజేశారు. విద్యార్థినీ విద్యా ర్థులకు తల్లి దండ్రుల సమక్షంలో మెడల్స్ ఉత్తీర్ణత సర్టిఫికెట్లను తాంద్ర చేతుల మీదగా అందజేశారు.



## రైల్వే గేటు సమీపంలో ఆక్రమణలు తొలగింపు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు రైల్వే గేట్ సమీపంలో అక్రమంగా నిర్మించిన ఇంటిని రైల్వే అధికారులు కూల్చివేశారు. దీనికి సంబంధించి గతములో ఈ అక్రమ ఆక్రమణకు సంబంధించి ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకుని వచ్చినప్పటికీ దీని గురించి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలో సోమవారం కె.సుబ్బా రెడ్డి(సీనియర్ సెక్షన్ ఇంజనీర్)నేతృత్వంలో జెసిబితో నేలమట్టం చేసారు. ఈ కార్యక్రమంలో జి.చంద్ర శేఖర్(సెక్షన్ ఇంజనీర్), జి.వెంకటప్పయ్య,ఏ యస్ ఐ, మరియు రేపల్లె రైల్వే పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి మీడియా ప్రతినిధి కొమ్మినేని వ్యాఖ్యలు దుర్మార్గం

**- మార్కెట్ యార్డ్ చైర్మన్ పూర్ణకుమారి**



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అమరావతి మహిళా రైతుల పట్ల అమానుష వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కొమ్మినేని తక్షణం అమరావతి మహిళా రైతులకు క్షమాపణ చెప్పాలని వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి డిమాండ్ చేశారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ‘అమ రావతి మహిళల ఉసురు తగిలి వైకాపా 11 స్థానాలకు పడిపోయిందన్నారు. సాక్షి ఛానల్ చర్చలో రాజధాని మహిళల్ని, అమరావతిని కించపరుస్తూ పాత్రికేయులు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. మహిళల్ని ఘోరంగా అవమానిం చడం జగన్ సహా వైసీపీ నేతల పైశాచికానందానికి పరాకాష్ఠని మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని గొట్టిపాటి డిమాండ్ చేశారు.

## అందుబాటులో వరి విత్తనాలు



నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్ వరి విత్తనాలు అందుబా టులో ఉన్నాయని మండల వ్యవసాయాధి కారి వి. రమేష్ బాబు చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కిలో వరి విత్తనా లకు ఐదు రూపాయిలు సబ్సిడీ ఇస్తుందని, వరి విత్తనాలు అవసరమైన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసికోవాలన్నారు. బిపిటి 5204, ఎంటియూ 1061 వరి రకాలు అందుబాటులో ఉన్నందున రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసికోవాలని రమేష్‌బాబు చెప్పారు.

# యోగాంధ్రలో భాగస్వాములు కావాలి

**21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి**

**యోగా ర్యాలీ ప్రారంభోత్సంలో కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్ విజయకుమార్**





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంచేసే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా యోగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన యోగా ర్యాలీని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతల పాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు బిఎన్.విజయకుమార్, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణలతో కలసి జెండా ఊపి ప్రారంభించి యోగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ యోగా ర్యాలీ ఒంగోలు కలెక్టరేట్ వద్ద నుండి మినీ స్టేడియం వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలోని అన్నీ వర్గాల ప్రజలను యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంచేసే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా యోగా కార్యక్రమాలు




నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సంవత్సరం జూన్ 21న వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమం లో ప్రధానమంత్రి పాల్గొననున్న నేపధ్యంలో సుమారు 5 లక్షల మందితో వైజాగ్‌లో యోగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గత నెల 21 నుండి యోగాంధ్ర క్యాం పెయిన్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యోగ ర్యాలీలు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20న సుమారు 10 వేల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు అందరు కృషి చేయాలన్నారు. ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకట నాయుడు, మెప్మా పిడి శ్రీహరి, బీసీ కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాసరావు, ఆయుష్ శాఖ ఆర్‌డిడి పద్మజ్యోతి, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, యోగ సాధకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**సాయిబాబా సెంట్రల్ స్కూల్‌లో జరిగిన 'షైనింగ్ స్టార్స్'లో కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్**

**ప్రతిభ గల విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్, నగదు పురస్కారాలు ప్రదానం**






ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు పట్టువిడవ కుండా కృషి చేసినట్లయితే అనుకున్నది సాధించినవారౌతారని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని పెళ్లూరులో గల సాయిబాబా సెంట్రల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతల పాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, బిఎన్ విజయకుమార్, నగర మేయర్ గంగాడ సుజాత, ఏపి లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్‌లతో కలసి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 10వ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన 242 మంది 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులను, 36 మంది ఇంటర్ విద్యార్థిని విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్, మెడల్, రూ.20 వేల నగదు పురస్కారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మండలం నుండి అత్యధిక మార్కులు పొందిన ఆరుమందిని ఎంపిక చేసి ఈ రోజు అవార్డు ప్రదానం చేయడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో మొత్తం 242 మంది పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు, 36 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్, మెడల్ రూ 20 వేల నగదు పురస్కారం ప్రధానం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి విదార్ది ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు పట్టుదలతో కృషితో సాధన చేసినట్లయితే కచ్చితంగా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సూచించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ఈ రోజుల్లో చదువు అనేది చాల ముఖ్యమని, చదువు కుంటేనే భవిష్యత్ ఉంటుందన్న ఉద్దేశ్యంతో విద్యార్థులను ప్రోత్సహిం చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. నేడు కార్పోరేట్ స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ స్కూల్స్ ను ఆధునీకరించి అవసరమైన మౌలిక సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ మంచిగా చదువుచున్న విద్యార్థులను ప్రోత్సహించా లన్నదే 'షైనింగ్ స్టార్స్' ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి లైవ్ స్టాక్ డవలప్మెంట్ ఏజెన్సీ కార్పోరేషన్ చైర్మన్ షేక్ రియాజ్‌లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి కిరణ్ కుమార్, ఆర్ఐఓ సైమన్ విక్టర్, విద్య శాఖ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలి

**మొదటి పేజీ తరువాయి** సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్థానిక అంశాలు, వనరులు, స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని నియోజకవర్గాలు కూడా సమగ్రంగా అభివృద్ధి చెందేలా దృష్టి సారిచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగానే ప్రజలను, ప్రజాప్రతినిధులను, ప్రైవేటు సంస్థలను, ఇతర ప్రముఖులను భాగస్వాములను చేస్తూ నియోజకవర్గాల అభివృద్ధి కోసం విజన్ డాక్యుమెంట్లు రూపొందించేలా దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. పరిపాలనలో సాంకేతికతకు పెద్దపేట వేసామన్నారు. స్మార్ట్ వర్క్ చేస్తూ నియోజకవర్గాలు, జిల్లాలు సమగ్రంగా అభివృద్ధి చెందేలా సమన్వయంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని ఈ నెలలో ప్రారంభిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా తీసుకెళ్తామని, తలసరి ఆదాయాన్ని ప్రతి ఏడాది సమీక్షిస్తూ జిల్లాల అభివృద్ధికి నిర్దేశాలు మారుస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సిపిఓ వెంకటేశ్వర్లు, స్టాక్ లైవ్ సొసైటి ఛైర్మన్ షేక్ రియాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.









# అట్టహాసంగా సీతారామయ్య పట్టాభిషేకం

**మొదటి పేజీ తరువాయి** వచ్చిన ప్రతిసారి పార్టీ గెలుపునకు ఎనలేని కృషి చేశారు. 2025 ఎన్నికల్లో కొత్తపట్నం ప్రాంతంలో అత్యధిక మెజార్టీ వచ్చేలా తనదైనశైలిలో కృషి చేశారని వివరించారు. అందరికి మంచి చేయాలనే ఆలోచనతో ఉండే సీతారామయ్యకు పిడిసిసి బ్యాంకు పదవి రావడం శుభపరిణామం అన్నారు. పిడిసిసి బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బ్యాంకు పురోగాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టంగా చెప్పారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ పిడిసిసి బ్యాంకును మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. రైతులకు అన్నీ విధాలుగా మేలు జరిగేలా, బ్యాంకు లక్ష్యాలకు అనుగుణంగా వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.



లైవ్ స్టాక్ సొసైటీ అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ 2025 ఎన్నికల్లో దామచర్ల గెలుపునకు ఎంత కష్టపడ్డారో దగ్గర ఉండి చూశానన్నారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేసిన సీతారామయ్యకు పిడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా అవకాశం లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, శ్రీహర్షిణీ విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, జనసేన నాయకులు కంది రవిశంకర్, అన్నీ నియోజకవర్గాల ముఖ్య నేతలు, రైతులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సీతారామయ్యకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జనరద్దీతో పిడిసిసి బ్యాంకు ఆవరణం, పరిసర ప్రాంతం కోలాహలంగా మారింది.

# వైసిపి జుగుప్సాకర వ్యాఖ్యలు పతనానికి పరాకాష్ట

**మొదటి పేజీ తరువాయి** పెట్టుకుని వైసీపీ అంథపాతాళానికి వెళ్ళిపోయిందని ధ్వజమెత్తారు. ఇప్పుడు అమరావతి ఆడబిడ్డలపై జుగుప్సాకర వ్యాఖ్యలు వైసిపి పతనానికి పరాకాష్టగా మారుతుందన్నారు. వైసీపీని, సాక్షి మీడియాను మూసేసే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. వైసీపీ నేతల తీరును యావత్తు సభ్య సమాజం ఛీత్కరిస్తోందని ఎద్దేవాచేశారు. అమరావతి మహిళలపై చేసిన వ్యాఖ్యలకు జగన్, సాక్షి యాజమాన్యం బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి స్వామి డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

# వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా పూర్ణకుమారి






- పదవీ ప్రమాణం చేసిన నూతన పాలకవర్గ సభ్యులు
- ఛైర్మన్ పూర్ణకుమారికి గజమాలతో సత్కారం
- రైతు ప్రయోజనాల కోసం పనిచేయాలి: మంత్రి పార్థసారథి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.ఆదివారం రాత్రి వేమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి పదవీ ప్రమాణ మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు.రైతు ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని గుర్తు చేశారు. ఖరీఫ్ ప్రారంభానికి ముందుగానే రైతు భరోసా, ఈనెల 15 తల్లికి వందనం, ఆగస్టు 15 నాటికి ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు సుపరిపాలన చూసి ఓర్వలేని ప్రతిపక్ష వైసిపి,రాష్ట్రంలో అరాచకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నదని వీటిని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని అందులో భాగంగానే గొట్టిపాటికి నేడు ఈ పదవి లభించినట్లు గుర్తు చేశారు.పార్టీ పట్ల గొట్టిపాటి దంపతులకు ఉన్నటువంటి నిబద్ధత వారి ఉన్నతి కి దోహదపడుతుందన్నారు. చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కుటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులను వైసీపీ పార్టీ నేతలు ఇస్టాను సారంగా మాట్లాడుతూ చివరికి మహిళా రైతులను వ్యభిచారులుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలుగుదేశం ప్రభుత్వంలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమాన్ని ఓర్చుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమ స్థాయిని దిగజార్చుకుని మాట్లాడుతున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా అమృతలూరు నుంచి చైర్మన్ గొట్టిపాటి భారీ ర్యాలీగా జంపని చేరుకుని అక్కడినుంచి ఎమ్మెల్యే ఆనందబాబుతో కలిసి వేమూరు మీదుగా స్థానిక మార్కెట్ యార్డ్‌కు చేరుకున్నారు.భారీ స్థాయిలో బాణసంచా కాలుస్తూ కార్యకర్తల నడుమ భారీ ఊరేగింపు నిర్వహించారు. నూతన పాలకవర్గం చేత మార్కెటింగ్ శాఖ ఏడి శ్రీనివాసరావు పదవీ ప్రమాణాలు చేయించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గొట్టిపాటి భాను గంగాధర్,వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,జొన్నగడ్డ విజయ్ బాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్,దండే సుబ్బారావు, జనసేన పార్టీ నేత పూసా రాజేష్,మైనేని మురళీకృష్ణ,వాకా శేషుబాబు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసిక వికాసం, సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ ,మెప్మా ఆధ్వర్యంలో యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలన్నారు. రోజు 45 నిమిషాలు యోగాను ఆచరించినట్లయితే జీవితాంతం ఆరో గ్యంగా అనందంగా ఉండవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డానియేల్ జోసఫ్, తహసీల్దార్ ఏ.రవి శంకర్, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కళాశాల విద్యార్థి నీల వీరేంద్రకు షైనింగ్ స్టార్ అవార్డు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణం శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లో అత్యధిక మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించిన రూరల్ పిరాట్లంక గ్రామంకు చెందిన నీలా సుధీర్ కుమార్ అనితల పుత్రుడు నీల వీరేంద్ర శేష్ రావు సోమవారం కలెక్టర్ వెంకట మురళీకృష్ణ బాపట్ల చీ రాల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బాల కొండయ్యల చేతుల మీదగా ప్రతిభ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యతోపాటు సాంస్కృతిక సమాజం పట్ల అవగాహనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తద్వారా విద్యార్థులు సేవాభావం విద్య పట్ల మక్కువ సాధించి కళాశాలకు ర్యాంకులు తీసుకువస్తూ వీరేంద్ర జిల్లా ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. అనంతరం విద్యార్థి వీరేంద్ర శేషురావుకు గ్రామస్తులు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

## షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులలో జిజెసి విద్యార్థి ప్రతిభ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్.అభినాష్ రాజు జిల్లా స్థాయిలో షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి హెచ్ఈసి గ్రూపు నందు 954/1000 మార్కులు సాధించి, ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ అవార్డులలో భాగంగా నగదు బహుమతి 20వేల రూపాయలు, ప్రశంశా పత్రం మెడల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకు న్నారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ ఖాసిం పీరా, కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ప్రతిభ అవార్డు అందుకున్న కళాశాల విద్యార్థులు




మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రాయల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సీనియర్ ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు బాపట్ల ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రతిభా అవార్డులు అందుకున్నారు. ఎంపీసీ విభాగంలో ఓబుల శెట్టి దిలీప్‌కు బాపట్ల జిల్లా స్థాయిలో 989 మార్కులు రాగా ప్రతిభ అవార్డుకు ఎంపికగా, సీఈసీ విభాగంలో బద్దేటి అనూహ్యకు 964 మార్కులు సాధించి ప్రతిభ అవార్డులు అందుకున్నారు. వీరికి ప్రభుత్వం నుంచి రూ.20వేలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం, మెడల్ అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి, ఇంటర్మీడియట్లో ప్రతిభ అవార్డులు అందిస్తున్న క్రమంలో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బాపట్ల పట్టణంలో శ్రీ సాయి కన్వెన్షన్ హాల్‌లో ప్రతిభ అవార్డులు అందజేయగా బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు ఎం.కొండయ్య చేతుల మీదుగా ప్రతిభ అవార్డుతో పాటు రూ.20వేలు చెక్కును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వీర గంధం శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రావి అంకమ్మ చౌదరి మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ప్రతిభ అవార్డులు పొంది, భవిష్యత్తులో కూడా ఇలానే చదివి ఇంకా మంచి అవార్డులు పొందాలని అన్నారు. ప్రతిభా అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని మంచి మార్కులు సాధించేలా మంచిగా చదువు చెప్పిన కళాశాల అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డులు నగదు ప్రోత్సాహం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా సంగుపాలెం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పుట్టినరోజు సందర్భంగా సంగుపాలెంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ యాజలి, సంగుపాలెం మధ్య హోరాహోరిగా జరిగింది. ఈ పోరులో సంగుపాలెం జట్టు విజయం సాధించింది కెప్టెన్ బర్మా జాన్ బాబుకు ట్రోఫి అందించుట జరిగింది. హ్యాట్రిక్ వికెట్లు సాధించిన వడ్లమూడి చిట్టిబాబును మాన్ అఫ్ ది మ్యాచ్‌గా ప్రకటించారు. బహుమతులు ప్రధాన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్, సీనియర్ నాయకులు యల్.వెంకటపతి రాజు, బాపట్ల పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాసీం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాంబమూర్తి రాజు, పార్టీ సీనియర్ నాయకులు మురళి రాజు, దీనబాబు, మంతెనవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మురళి, చందోలు గ్రామ పార్టీ అధ్యక్షులు రజాక్, మహిళా కమిటీ మెంబెర్ సరోజినీ, క్రికెట్ క్రీడా అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## సీతారాముల కల్యాణ మహోత్సవం

పామూరు, మేజర్‌న్యూస్: వడియ రాజుల తిరునాళ్ల సందర్భంగా పట్టణంలోని వడ్డె పాలెం కరెంట్ ఆఫీస్ కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ప్రారంభం కానుంది. నేడు ఉదయం సీతారాములకు పూజలు నిర్వహిస్తారు. రాత్రికి సంగీత కచేరీ, 11న చెంచులక్ష్మి నాటకం ప్రదర్శన జరుగుతుంది. 12న సీతారాముల కళ్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. భక్తులు అదే సంఖ్యలో పాల్గొని సీతారామ కళ్యాణ మహోత్సవం విజయవంతం చేయాలని దేవస్థానం నిర్వాహకులు తెలిపారు.

## పిడిసిపి ఛైర్మన్ సీతారామయ్యకు లలిత్‌సాగర్ అభినందనలు




దర్శి, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా పిడిసిసి చైర్మన్ కే.సీతా రామయ్యకు టిడిపి యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ అభినందనలు తెలిపారు. పిడిసిసి బ్యాంక్ నూతన చైర్మన్ కె.సీతారామయ్య పదవి స్వీకరణ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. ఒంగోలులోని పీడీసీసీ బ్యాంక్ నందు పీడీసీసీ బ్యాంక్ నూతన చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య పదవి స్వీకరణ కార్యక్ర మం లో టిడిపి యువ నాయ కులు డాక్టర్ కడి యాల లలి త్ సాగర్ పాల్గొ న్నారు. ఆయనతో పాటు దర్శి నియోజక వర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ 2047 మార్గదర్శకాలపై సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే, అధికారులు





చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గాల స్థాయిలో అధికారులు, శాసనసభ్యులకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో నియోజకవర్గాల స్థాయిలో స్వర్ణాంధ్రవిజన్ 2047 మార్గదర్శకాలను అమలు పరచుటకు నియోజకవర్గాల వారీగా డిపిఆర్‌లు తయారు చేయుటకు, వాటి అమలుపరచుట గురించి సోమవారం ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈకార్యక్రమంలో సంతనూతలపాడు శాసన సభ్యులు బి ఎన్ విజయకుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్, సంతనూత పాడు నియోజక వర్గం పరిధిలోని ఎంపీడీవోలు ఎమ్మార్వోలు, చీమకుర్తి పురపాలక సంఘ కమిష నర్, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు పాల్గొన్నారు.

## యోగాసనాలతో రోగాలు, రుగ్మతలు దరి చేరవు

### మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య

### చీమకుర్తిలో ఘనంగా "యోగాంధ్ర"ర్యాలీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రతిరోజు యోగాసనాల ద్వారా రోగాలు, రుగ్మతలు దరిచే రకుండా చేయవచ్చునని మున్సిపల్ కమిషనర్ వై రామ కృష్ణయ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రంలో నెలరోజులపాటు యోగా ఆంధ్ర కార్యక్రమంను నిర్వహిస్తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఆధ్వర్యంలో చీమకుర్తిలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 45 నిమిషాలు యోగాకు కేటాయించినట్లయితే, ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆసుపత్రులకు అయ్యే డబ్బులు ఆదా చేసుకోవ చ్చునని తెలిపారు. ప్రతిరోజు వివిధ వర్గాల వారు, వ్యాపారస్తులు, ఉద్యోగ స్తులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, జర్నలిస్టులు, మహిళలు అందరితో యోగాసనాలు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌన్సిలర్లు సచివాలయ ఉద్యోగులు మెప్మా మహిళలు పాల్గొన్నారు

## కొమ్మినేని, కృష్ణంరాజులపై చర్యలు తీసుకోవాలి

### తాలూకా స్టేషన్‌లో తెలుగు మహిళల ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అమరావతి రాజధాని మీద అసభ్యకరంగా మాట్లాడిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు మీద తగు చర్యలు తీసుకోవాలని తెలుగు మహిళలు తాలూకా స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ కృష్ణంరాజు అనే జర్నలిస్ట్ అమరావతి రాజధానిని వేశ్యల రాజధానిగా పోల్చి మహిళలను అవమానించారని వారిపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఒంగోలు నియోజకవర్గ మహిళా నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు అమరావతి రాజధానిని దేశంలోనే గొప్ప రాజధానిగా నిర్మిస్తున్నారని ఓర్వలేక వైసీపీ విషన్ని చిమ్ముతుందని, ప్రజలు వారికి 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారన్నారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీ పార్టీని ప్రజలు భూస్థాపితం చేస్తారని అన్నారు. అమరావతి శాతవాహనుల రాజధాని బౌద్ధ క్షేత్రం శాంతి స్థాపన జరిగిన ప్రాంతం అని, రాజధానిని అవమానించిన కృష్ణంరాజు సు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి అన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా జిల్లా అధ్యక్షులు రావుల పద్మజ, కార్యదర్శి బీరం అరుణ, నిడమనూరి పావని, పసుపులేటి సునీత, కుసుమ కుమారి, ఆళ్ల వెంకటరత్నం, జీ. పద్మావతి, నారాయణమ్మ, అనంతమ్మ, పి.వి లక్ష్మీ, ఎస్‌కె హరీఫా, ఎస్‌కె ముంతాజ్, ఉమామహేశ్వరి, ఎం.లావణ్య, లక్ష్మీ దేవి, తదితరులు పాల్గొన్నారు.



## మదనవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో కదిరి పార్థసారధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పామూరు పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన అతిపురాతన చరిత్ర కలిగిన ప్రముఖ దేవస్థానం శ్రీ రుక్మిణీసత్యభామ సమేత మదనవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో సోమవారం కాపునాయుడుల ఉభయం సందర్భంగా కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత మదనవేణుగోపాలస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ ప్రతినిధులు కదిరి పార్థసారధిని వేదపండితుల ఆశీర్వాదాల మధ్య స్వామివారి పూలమాల, పట్టువస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రముఖ కాపు నాయకులు ఆకుపాటి రమణయ్య దంపతులు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన భోజన వితరణ కార్యక్రమంలో పాల్గొని తదుపరి పట్టణంలోని వైభవంగా జరుగుతున్న గ్రామోత్సవంలో పార్థసారథి పాల్గొని పలువురు కాపునాయుడులను కలిశారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి వెంట దేవస్థానం కమిటీ ప్రతినిధులు, కాపు నాయకులు, అభిమానులు ఉన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: అన్నదాత సుఖీభవ పథకం, కౌలు గుర్తింపు కార్డులు, పంట రుణాలు మంజూరు చేయాలని కోరుతూ కొనకనమిట్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏ సురేష్ కు సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. స్కెల్ ఫైనాన్స్ ప్రకారం పంట సాగు చేసుకునేందుకు రెండు లక్షల పంట రుణం ఎటువంటి హామీ లేకుండా మంజూరు చేయాలని, కౌలు భూములు సాగు చేసే రైతులకు కౌలు కార్డులు అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏపీ రైతు సంఘం పి.కొండయ్య, నాయకులు కె కోటేశ్వరరావు, జి శ్రీను, విజయ్, ఎస్ వెంకటేశ్వర్లు, సిద్దయ్య పలువురు నాయకులు ఉన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులు



ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఊళ్ళగల్లు గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి దరిశి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు హాజరయ్యారు. ఉల్లగల్లు ఎస్సీకాలనీలో వివాహ శుభకార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు అరిగెల రాకేష్ కుమార్ - దానకుమారిల దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాలజీ సాగర్ అశ్వరాధించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, ఎస్సీ నాయకులు తాతపూడి తెల్లయ్య, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జగన్ హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



పొదిలి, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈనెల 11న మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టనున్న పోరు బాట కార్యక్రమం కోసం స్థానిక దర్శి రోడ్‌లో ఏర్పాటుచేసిన హెలిపాడ్ స్థలం, పొగాకు బోర్డును సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు పరిశీలించారు. అనంతరం పొగాకు బోర్డు ఏ.ఎస్ గిరి రాజా కుమార్‌కు తగు సూచనలు ఇచ్చారు.అలాగే పార్కింగ్ కోసం విశ్వనాథపురం జూనియర్ కాలేజీ మైదానం, మార్కాపురం అడ్డరోడ్డు, మర్రిపూడి అడ్డరోడ్డులోని స్థలాలను పరిశీలించారు.అనంతరం పోలీస్‌శాఖ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఆయన వెంట దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, సిఐ టి.వెంకటేశ్వర్లు, పొదిలి, తర్లపాడు ఎస్సైలు వివేమన, బ్రహ్మనాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ని అసభ్యంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని అసభ్య పదజాలంతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని తెనాలి జగన్ సభకు వచ్చినటువంటి ఒక దుండగుడు పవన్ కళ్యాణ్‌ని నీచంగా తిడుతూ మాట్లాడిన మాటలను జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండిస్తూ దర్శి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారశెట్టి పిచ్చయ్య, టిడిపి టౌన్ అధ్యక్షుడు పుల్లల చెరువు చిన్న, జనసేన పార్టీ మండల నాయకులు పుప్పాల పాపారావు, దర్శి పట్టణ అధ్యక్షులు శాతరాజు కొండయ్య, పసుపులేటి చిరంజీవి జనసేన పార్టీ టిడిపి వీర మహిళలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ప్రతిభ అవార్డుకు ఎంపికైన బాలయేసు విద్యార్థులు




నగరం, మేజర్‌న్యూస్: 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తీర్ణులై అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ప్రతిభ అవార్డుకు మండల కేంద్రమైన నగరంలోని బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారు. వారిలో సిహెచ్ జాస్మిత (599), జె. జ్యోతిశ్రీ (577)లు మార్కులు పొందిన విషయం పాఠకులకు విదితమే. వీరిని రాష్ట్ర ప్రభుత్వం అవార్డులతో సత్కరించనున్నారని హైస్కూలు కరస్పాండెంట్ సిస్టర్ సునా, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సజీవలు చెప్పారు. వీరి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను వారితోపాటు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## యోగాని జీవనశైలిగా మార్చుకుందాం




పామూరు, మేజర్‌న్యూస్: యోగా మన ఆరోగ్యానికి బలమైన ఔషధం శరీరకంగా ఉండటమే కాక మానసిక ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది అందరూ దీనిని జీవనశైలిగా చేసుకోవాలి అని ప్రకాశం జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గద్దె ఏడుకొండలు, పామూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పామూరు పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి పుర వీధులలో యోగాంధ్ర పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై బ్రహ్మయ్య,ఇఓపిఆర్డి అరవింద రెడ్డి, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రత్నకుమార్, సయ్యద్ అమీర్ బాబు, మెంటా నరసింహారావు, బోయల్ల నారాయణరెడ్డి, ఇర్రి కోటిరెడ్డి, నోస్సం నాగేంద్ర చారి, డివి మనోహర్, కావేటి సుబ్బయ్య, పండిటి హరీష్, నర్సింగ్ సాంబశివరావు, మోబిన్ మోలాలి, గోళ్ళ పద్మజ, సిద్దవటం కృష్ణ వేణి, యటా రాఘవులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలివ్వాలి



కొండెపి, మేజర్‌న్యూస్: రైతులకు, కౌలు రైతులకు 90శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి అన్నారు. సోమవారం కొండెపి మండల కార్యాలయం దగ్గర రైతు సంఘం నాయకులతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని బ్యాంకులలో పంట రుణాలు ఇవ్వాలి రైతులకు, కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం సి2, 50శాతం ప్రకారం పెంచాలి, రైతులందరికీ పంటల భీమాను వర్తింపజేయాలి అని అన్నారు. అనంతరం తాసిల్దార్ మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.లక్ష్మి, సాయి, డి.బ్రహ్మయ్య, రోశయ్య, నాగభూషణం, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం అద్దంకి పట్టణ మరియు మండలంలో జరిగే పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారని కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఉదయం 9:00 గం॥లకు రేణింగవరం రోడ్డులోని గరటయ్య కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం, 9:30 గం॥లకు మండలంలోని గోవాడ గ్రామానికి నూతనంగా నిర్మించిన బిటి రోడ్డు ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. ఉదయం 10:00 గం॥లకు మండలంలోని కొటికలపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంతర్గత సిసి రోడ్ల ప్రారంభోత్సవం, అనంతరం పార్వతీపురం గ్రామం వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొంటారని కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# యోగాంధ్ర దిశగా ప్రభుత్వం అడుగులు







సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: వికసిత్ భారత్ లక్ష్యంతో యోగాంధ్ర దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భావన్నారాయణ స్వామి దేవాలయం ఎదురుగా రథం బజారులో యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం సోమవారం జరిగింది. కల్చరల్ ఆర్టిస్ట్ యూత్ గ్రూప్ అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, జిల్లా అధికారులు, పట్టణ ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు. కేర్ నాచురోపతి వైద్య కళాశాల విద్యార్థుల విన్యాసాలు, యోగా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యోగాసనాలలో జాతీయ అవార్డు పొందిన జెపంగులూరు మండలం చందలూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్.శృతి నిర్వహించిన యోగా సనాల ప్రదర్శన అందరిని అబ్బురపరచడ తోపాటు స్ఫూర్తి నింపాయి. అనంతరం పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. యోగా ప్రాధాన్యతను వివరిస్తూ మానవహారం నిర్వహించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర దిశగా ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలోకి వెళ్తున్నట్లుగానే యోగాంధ్రలోనూ విజయాలు సాధిం చాలన్నారు. ఈనెల 21వ తేదీన సూర్యలంక బీచ్‌లో ఐదు వేల మందితో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ట్రైనర్ శైలజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కనకనాగవరపమ్మ అమ్మవారి సిడి మహోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం రావూరి పేట శివారు నందు కొలువై ఉన్న శ్రీ కనక నాగవరపు అమ్మవారి సిడి మహోత్సవం మంగళవారం 4:32 నిమిషాలకు అత్యంత వైభవంగా జరుగుతుందని కనుక మండలంలోని యావన్మంది భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి సిటీ మహోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కార్య నిర్వహణ అధికారి పోతిని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ (పార్లమెంట్ సభ్యులు బాపట్ల), ఏలూరు సాంబశివరావు శాసనసభ్యులు పర్చూరు, మద్దులూరు మాలకొండయ్య చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు ఆహ్వానితులుగా వస్తున్నట్లు తెలుపుతూ, మంగళవారం ఉదయం జరుగు కార్యక్ర మాలలో అమ్మవారికి విశేష పూజలు దేవస్థానం వద్ద భజన కాలక్షేపం పాట కచేరి జరు గునని సాయంత్రం అమ్మవారి తిరునాళ్లలో భాగంగా 70 అడుగుల విద్యుత్ ప్రభ ప్రత్యేక ఆకర్షణ కాగా, ప్రభ వద్ద ఒంగోలు ఎస్వీఎస్ ఈవెంట్స్ వారి సాంస్కృతిక కార్యక్రమం, జ్యోతి రయ్యి బాలభక్తి భజన కోలాట సమాజం దేశాయ పేట వారి కార్యక్రమం నిర్వహించ బడునని తెలిపారు.

## అనుమతులు లేకుండా వెంచర్లు వేయరాదు: తహసీల్దార్



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజలు ఇక కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవడమే నా మొదటి కర్తవ్యం అని పామూరు తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు అన్నారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజల సమస్యలపై తాను ప్రత్యేక బాధ్యతతో స్పందిస్తానని స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలకు తావు ఉండదని హెచ్చరించిన ఆయన, ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు లేకుండా వెంచర్లు వేసే వారిపై చర్యలు తప్పవని, చట్టబద్ధమైన పద్ధతిలో ల్యాండ్ కన్వర్షన్ చేసుకుని భూములు కొనుగోలు చేయాలని ప్రజలకు సూచించారు. ల్యాండ్ కన్వర్షన్ లేకుండా భూములు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో నష్టపోతారని హెచ్చరించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ప్రతి వారం ఒక రెవెన్యూ గ్రామంలో అధికారులతో కలిసి నేరుగా ప్రజల సమస్యలు విని వెంటనే పరిష్కారం అందించే దుకు త్వరలో గ్రామస్తులతోనే ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. తాను నిష్పక్షపాతంగా, పారదర్శక ంగా, ప్రజా పక్షాన నిబంధ విధులు నిర్వహి స్తానని, ప్రజల సౌకర్యం కోసం నిరంతరం పనిచేస్తానని తహసీల్దార్ వాసుదేవరావు స్పష్టం చేశారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్‌పై కఠినచర్యలు తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్ నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతల ప్రభాకర్ సోమవారం కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్‌కు స్థానిక డిఎస్పి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు కమర్షియల్ ప్రాజెక్టులుగా మారాయి అన్నారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ యాప్స్ యువత జీవితాలను చిధిమేస్తున్నాయన్నారు. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున బెట్టింగ్స్ యాప్స్‌ను ప్రమోట్ చేయడంతోపాటు పెద్ద పెద్ద స్టార్ క్రికెటర్స్ సైతం ఈ బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్స్ చేస్తుండడంతో వారి అభిమానులైన యువత ఈ బెట్టింగ్ యాప్స్ వలలో పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ యాప్స్‌పై అలాగే బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూలంగా స్పందించిన డిఎస్పీ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్ నిర్వహిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణ చంద్రరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.



## ప్రతిభ అవార్డు అందుకున్న పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థినీలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్లలోని "సాయిరాం కన్వెన్షన్ హాల్" నందు 9వ తేదీ సోమవారం జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన స్టూడెంట్స్‌కు రాష్ట్ర విద్యాశాఖ షైనింగ్ స్టార్ 'ప్రతిభా అవార్డులు' ఇవ్వడం జరిగింది. వేటపాలెం మండలం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన సజ్జా దివ్యశ్రీ 596 మార్కులు సాధించి 'బిసి-బి' కేటగిరీలో, పొగడ దండ శ్రావణి 588 మార్కులు సాధించి 'ఓసి' కేటగిరిలో 'ప్రతిభా అవార్డులు' బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ రాజు, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చేతుల మీదుగా పొందారు. ఒక్కొక్కరికి 20 వేల రూపాయల నగదు, మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమలం దీప్తి, టీచర్స్, స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఊటుకూరి శ్రీమన్నారాయణ, సెక్రటరీ రొండా దశరథరామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, గ్రామస్తులు "ప్రతిభా అవార్డు" పొందిన విద్యార్థినీలను అభినందించారు.

## మౌంట్‌ఫోర్ట్ పాఠశాలలో షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డుల పండుగ



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి సంవత్సరం అవార్డులను కైవసం చేసుకోవడంలో మౌంట్ ఫోర్ట్ పాఠశాల ప్రథమ స్థానంలో ఉంటుందని మరొకసారి నిరూపించారు. ఈ తరహాలో 2025 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన (ప్రతిభ అవార్డ్స్) షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు బాలకొండయ్య చేతులమీదుగా మా పాఠశాలకు చెందిన విద్యార్థి తుపాకుల ఉష్షశ్రీ ప్రతిభా పురస్కార పత్రం, 20 వేల రూపాయల నగదు బహుమతి మెడల్‌ను అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉషశ్రీకి అభినందనలు తెలియజేశారు.

# వైకాపా సైకోలపై చర్యలు తీసుకోవాలి

## తెలుగు మహిళలు డిమాండ్



దర్శి, మేజర్‌న్యూస్:ప్రజా రాజధాని అమరావతి పరిసర ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు అత్యధిక స్థాయిలో ఉన్నారని అమరావతిని వేశ్యల రాజధాని అని, ఎస్‌సి, ఎస్‌టి మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడిన వైకాపా సైకోలపై చర్యలు తీసుకోవాలని దర్శి నియోజకవర్గానికి చెందిన మహిళలు డిమాండ్ చేశారు. రాజధాని మహిళలను సాక్షి డిబేట్‌లో కించపరిచిన జర్నలిస్ట్ కొమ్మినేని, కృష్ణంరాజు లపై వెంటనే చర్యలు తీసుకోవాలని దర్శి నియోజకవర్గ తెలుగు మహిళా నాయకురాళ్లు డిమాండ్ చేశారు. అమరావతి ప్రాంత మహిళలను కించపరిచిన సాక్షి ఛానల్ వెంటనే నిలిపివేసి, సాక్షి ఛానల్ డిబేట్లో మహిళలపై ఇష్టాను రీతిగా మాట్లాడిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు అనే వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, మహిళ లోకం కన్నీరు పెట్టెలా చేసిన సాక్షి ఛానల్ ప్రసారాలను నిలిపి వేయాలని, రాజధాని మహిళలను అసభ్య పదజాలంతో అభివర్ణిస్తూ కొమ్మినేని డిబేట్ లో కృష్ణంరాజు అనే వ్యక్తి మాట్లాడడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ అతనిపై తక్షణమే కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం దర్శి పోలీస్ స్టేషన్ నందు ఎ.ఎస్.ఐ రాంబాబుకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ మాదపాకుల శ్రీనివాసరావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్న, జనసేన నాయకులు పసుపులేటి చిరంజీవి, మహిళలు టిడిపి రాష్ట్ర మహిళా సంఘమ్ కమిటీ సభ్యులు మాలపాటి శోభారాణి, మేడిశెట్టి నాగమని, కనదం విజయ, ఫాతిమ, శ్రీదేవి, రుభిక, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఆవశ్యకతపై ర్యాలీ




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల, గ్రామ పంచాయతీల యందు యోగా చేయడం వలన కలుగు ఉపయోగాలు, యోగ ఆవశ్యకత, యోగా డే ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు తెలియజేయుటకు సోమవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బందితో కలసి మండల పరిషత్ కార్యాలయం నుండి హలో బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగ సాధన చేస్తే ఆరోగ్యవంతమైన జీవితం సహకారం అవుతుందని ఆయన తెలిపారు. వివిధ శాఖల సిబ్బంది సమన్వయపరచుకొని ర్యాలీని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్‌బాషా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, తాహసిల్దార్ ఎన్.వాసు, డిప్యూటీ ఎంపీడీఓ ఒంగోలు అన్నమ్మ మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్, వెలుగు ఏపిఎం ఉపాధి హామీ ఎపిఓ స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణయ్య, ఉపాధి హామీ సిబ్బంది, రెవిన్యూ శాఖ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## అధైర్యపడొద్దు అండగా ఉంటా

– డాక్టర్ లలిత్‌సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని చెరువుకొమ్ము పాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఆకుల రామకృష్ణ గుండెపోటుతో మరణించాడు. ఆయన కుటుంబ సభ్యులను టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. చెరువుకొమ్ముపాలెంకు చెందిన టిడిపి నాయకులు ఆకుల వెంకట్రావు సోదరుడు ఆకుల రామకృష్ణ హార్ట్ ఎటాక్ కారణంగా మృతి చెందాగా, ఆయన పార్థివ దేహానికి డాక్టర్ సాగర్ పూలమాలవేసి నివాళు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. డాక్టర్ లలిత్‌తో పాటు దర్శి మండల టీడీపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, సుబ్బారావు, బొట్ల కోటేశ్వరరావు, చిరంజీవి, చెరువుకొమ్ము పాలెం గ్రామ టీడీపి నాయకులు, మండలంలోని వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కంది, వరి పంటల్లో యాజమాన్య పద్ధతులపై అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని బండ్లమూడి, మంచికలపాడు గ్రామాలలో జరిగిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ (ప్రీ ఖరీఫ్) కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం కె.వి.కెడే నోడల్ ఆఫీసర్ కే.సంధ్యారాణి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. కే.సంధ్యారాణి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లా డుతూ ఖరీఫ్ సాగుకు అనువైన కంది పంట లోని రకాలు ఎల్ఆర్‌జి 52, బిఎంఎస్ఆర్ 736, కంది పంటలో వచ్చే ఎండు తెగులు, బూజు తెగులు నివారణ, వాటి సస్యరక్షణ పద్ధతులు గురించి, వరిపంటలో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ పద్ధతులు, వరి పంటలో వచ్చే ఉల్లి కోడు తెగులు గురించి వివరించారు. బాటమురళీనాయక్ మాట్లాడుతూ భూసార పరీక్షలు వాటి యాజ మాన్యం, పచ్చి రొట్టె గురించి మొక్కజొన్న పంట గురించి వాటిలో వచ్చే తెగులు గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. చీమకుర్తి మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీల గురించి, ఈ క్రాప్ బుకింగ్, సిసిఆర్సి కార్డ్స్ గురించి ఈ కార్యక్రమంలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కే. శివహరి ప్రసాద్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎం.శృతి మరియు అభ్యుదయ రైతులు పాల్గొనడం జరిగింది.

## జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: పొగాకు రైతులకు గిట్టుబాటుధర కల్పించాలని కోరుతూ ఈనెల 11వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టనున్న రైతన్నలకు అండగా జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి కోరారు. పొదిలి పొగాకు బోర్డు వద్ద జరిగే ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతు సంఘం నాయకులు, రైతులు అధిక సంఖ్య పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏలూరి సంజీవరెడ్డి, ఏసీ సెల్ అధ్యక్షులు మంచికల కోటేశ్వరరావు, ఉన్నం శ్రీను, రేగడపల్లి శ్రీను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు టీడీపీ అభినందనలు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రామచంద్రుని వాసుదేవరావును పామూరు మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ భూముల రికార్డుల్లో పారదర్శకత పాటించాలని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వాసుదేవరావు స్పందిస్తూ ప్రజలకు న్యాయం చేయడం మా ప్రధాన కర్తవ్యం రెవెన్యూ సేవలను సమర్థంగా అందించేందుకు కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి పామూరు మండల సీనియర్ నాయకులు పువ్వాడి రామారావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు మెంటా నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా ప్రతిభ అవార్డు అందుకున్న రబ్బానీ ముస్కాన్



పొదిలి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిభ అవార్డ్ ను సోమవారం శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థిని షేక్ రబ్బానీ ముస్కాన్ కలెక్టర్ తమీమ్ అన్సారియ చేతులమీదుగా ప్రతిభ అవార్డు అందుకున్నారు. ఇంటర్ ఎంపీసీ గ్రూప్‌లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించినందున ఈ అవార్డ్ కు ఎంపిక అయ్యారు. ఒంగోలులో జరిగిన ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో అవార్డ్ అందుకున్నారు. వారితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ మేదాకుమార్, జిల్లా ఇంటర్ బోర్డ్ అధికారి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తల్లిదండ్రులు రషీద్, పర్వీన్ బాబీ,కళాశాల యాజమాన్యం, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## హెచ్‌ఎం రోజా రాణిని సన్మానించిన గునుపూడి



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రోజారాణిని సోమవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ కలిసి శాలువా కప్పి, పూల బొకే అందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, టిడిపి నాయకులు వరికూటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ




పొదిలి, మేజర్‌న్యూస్: రెండవ సచివాలయం పరిధిలో సోమవారం యోగా ఆంధ్ర పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, ఎండి గౌస్, 5వ వార్డు అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, 6వ వార్డు అధ్యక్షుడు షేక్ రహిమాన్, రెండవ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## 'మీకోసం' అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'మీ కోసం'లో వచ్చే ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు చెప్పారు. వచ్చిన ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లో వచ్చిన వినతులను చూడాలని, అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ రీఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, డిప్యూటి కలెక్టరు పార్ధసారధి, స్పెషల్ డిప్యూటి కలెక్టరు కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు 'మీకోసం'కు 71 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 71 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాది దారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి లిఖితపూర్వక అర్జీలతో వారి సమస్యల గురించి ధైర్యంగా పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. స్వయాన అర్జీలు స్వీకరించిన ఫిర్యాదు దారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, సిసియస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డీటీసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.




# రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి






### జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టరేట్ వద్ద ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ధర్నా, జేసికి వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాలలో వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను పునరుద్ధరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కె చిన కరీముల్లా, దాసరి సునీల్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించామన్నారు. రద్దయిన కార్మిక చట్టాలలో వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలు కూడా ఉన్నాయన్నారు. అవి వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955, వేతన చెల్లింపు చట్టం 1958. అని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలు కాపాడేందుకు, వేతనాల చెల్లింపుకు, ఇతర సదుపాయాలకు, వేతన బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై ఈ చట్టాలు వర్కింగ్ జర్నలిస్టులకు తోడ్పడతయన్నారు. ఈ చట్టాల రద్దుతో జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలకు విఘాతం కలగడంతో పాటు వేతన చెల్లింపులకు సంబంధించిన అంశాలు ప్రస్తావనకు రాకుండా పోతాయన్నారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టులు యాజమాన్యాల నుంచి చట్టబద్ధమైన రక్షణ లేకపోవడంతో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితులన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఉన్న ఈ రెండు చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. మొత్తం మీడియాను ఒకే చట్ట పరిధిలోకి తెచ్చే విధంగా సరికొత్త చట్టాలు రూపొందించాల్సింది పోయి ఉన్న చట్టాలను రద్దు చేయడం ఎంత మాత్రం సరైన కాదన్నారు. కేంద్రప్రభుత్వం వెంటనే రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వి బ్రహ్మం మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు జర్నలిస్టులపై జరిగే దాడుల నిరోధించేందుకు అటాక్స్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు ఈ సమస్యలన్నీ ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని లేకపోతే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమని వారు ధర్నా అనంతరం మీకోసం సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి. భక్తవత్సలం, మాజీ అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు యు. రాజశేఖర్ కార్యదర్శి ఎస్కె ఖుషిధ, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, పి9 టీవీ మేనేజింగ్ డైరెక్టర్ పి కిరణ్‌కుమార్, ఏపీడబ్ల్యూజేఎఫ్ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం. బ్రహ్మయ్య, బైరపనేని శ్రీనివాసరావు, బాలాజీ కుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం: ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని అందులో భాగంగా పేదలు ఆర్థికంగా ఎదిగేందుకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్వర్ణాంధ్ర సాధన 2047 విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ గత ఐదేళ్లలో సైకో జగన్ మూర్ఖత్వపు నిర్ణయాలతో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి వ్యవస్థలన్నిటినీ నాశనం చేశాడని చంద్రబాబుతో వికాసం వైపు రాష్ట్రం పరిగెడుతుందనిఆమె అన్నారు. ఏడాది కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి కోరారని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రతి నియోజక వర్గం ఒక విజినరీతో ముందుకు వెళ్లాలన్నారని, పేదలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సిన కోరారు అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పాం. మరో రెండు, మూడు రోజుల్లోనే తల్లికి వందనం పథకం అమలు, అనంతరం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలుచేస్తామని, ఆగష్టు-15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తామని, దీపం-2 పథకాన్ని అమలు చేస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకెళుతున్నామన్నారు. విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పొలిటికల్ గవర్నెన్స్‌లో గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, నోడల్ ఆఫీసర్ యస్. జాన్సన్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, కురిచేడు తహసిల్దార్ రజిని, దర్శి ఇంచార్జ ఎంపీడీఓ ఏ.సుధాకర్, దర్శి మున్సిపల్ కమీషనర్ మహేష్, వ్యవసాయశాఖ అధికారులు,హౌసింగ్ డిపార్ట్మెంట్, ఎన్.ఆర్.జి. ఈ.ఎస్ అధికారులు ఇరిగేషన్, విద్యుత్ శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్న, నీటిసంగం డీసీ అధ్యక్షులు వెలుగొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముప్పా సురేష్ ఇంటిలో పోలీసులు సోదాలు



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ మధ్యకాలంలో జరిగిన ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసుకు సంబంధించి సదరు కేసు విచారణ అధికారి ఉత్తర్వుల మేరకు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ రజియా సుల్తానా బేగం తమ సిబ్బంది తో కలిసి మధ్యవర్తుల ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు మండల పరిధిలోని అమ్మానబ్రోలు గ్రామం గల ముప్పా సురేష్ ఇంటో సోదాలు నిర్వహించారు. సదరు ముప్పా సురేష్‌కి మిగిలిన ముద్దాయిలకు సంబంధించి మనీ ట్రాన్సాక్షన్స్ గురించి, ఆధారాల గురించి ఇతర ముఖ్యమైన పత్రాల కోసం సోదాలు నిర్వహించినట్లు తెలియజేశారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



బాపట్ల, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరోత్సవ సభ ఈకో హౌస్ నందు డాక్టర్ శరత్ బోస్ అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి విశిష్ట అతిధులు మానవతా డైరెక్టర్ ఏ రామంజుల రెడ్డి, మానవతా గుంటూరు శాఖ బాధ్యులు పావులూరి రమేష్, ఉప్పాల సాంబశివరావు హాజరయ్యారు. గతంలో తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించిన బాపట్ల శాఖ మానవతా అధ్యక్షులు ప్రొఫెసర్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సుబ్బారావు, కార్యదర్శి ప్రసన్నాంజనేయులు, కోశాధికారి చెన్నం శెట్టి కేశవులు, మహిళా కార్యవర్గ సభ్యులు పద్మజ, అనంత కుమారి లకు సభ్యులు తమ ధన్యవాదాలు తెలియజేశారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా ప్రొఫెసర్ హరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా రవికుమార్ యోగ మాస్టర్, కార్యదర్శిగా గురజాల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా మోదడుగు సూరిబాబు, కోశాధికారిగా చెన్నం శెట్టి కేశవులు, మహిళా సంఘం సెక్రటరీ మంజులత, కన్వీనర్ శ్రీలక్ష్మి, జాయింట్ సెక్రటరీ శ్రీదేవి, సభ్యులు శాంతి పబ్లిక్ రిలేషన్ కమిటీ సెక్రటరీ జి మోహన్ గౌడ్, కన్వీనర్ వై వెంకటనారా యణ, గవర్నర్ బాడీ చైర్మన్ డాక్టర్, వైస్ చైర్మన్ కన్వీనర్ టి రామాంజనేయులు, డైరెక్టర్స్ వి హరిబాబు, సిహెచ్ సత్యనారాయణ, కోట సుబ్బా రావు, ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మాన వతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉత్తమమైన సమాజం అందించేందుకే మానవతా స్వచ్ఛంద సంస్థ ముందు కు వచ్చిందని మనం అందరం సేవా భావంతో అందరూ ముందుకు వెళ్లాలని సేవలోని తృప్తి చెం దుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సమాజానికి మంచి చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు.



## సీతారామయ్యకు అభినందనలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: పిడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సీతారామయ్యకు టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు. సోమవారం ఒంగోలులో జరిగిన సీతారామయ్య ప్రమాణ స్వీకారోత్సవంలో చదలవాడ చంద్రశేఖర్ పాల్గొని సీతారామయ్యకు అభినందనలు తెలిపి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన సీతారామయ్యకు జిల్లాస్థాయి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులు లోకేష్, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌తో పాటు పలువురు శాసనసభ్యులుకు, దామచర్ల సత్యకు ధన్యవాదాలు తెలిపారు.

## బర్లీ రైతుల్లో మనోధైర్యాన్ని నింపిన ప్రభుత్వం



మార్టూరు, మేజర్‌న్యూస్: నల్ల బర్లీ పొగాకు రైతుల్లో ప్రభుత్వం ధైర్యాన్ని నింపిందని తెదేపా సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో నాలుగు రోజుల్లో మార్టూరులో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలుకు శ్రీకారం చుట్టబోతుందని అన్నారు. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని ఎట్టకేలకు నల్లబర్లీ కొనుగోలుకు చర్యలు చేపట్టింది. ఎక్కడికక్కడే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అభినందనీయం అని కొనియాడారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరికి మార్టూరు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు, తాటి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు కామేపల్లి జనార్ధన్, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ రజాక్, కాకోలు వెంకటేశ్వర్లు, తొండెపు ఆదినారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గర్భిణీలు, బాలింతలు పౌష్టి కాహారం తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటారని డాక్టర్ మధు శంకర్ తెలిపారు. ప్రతినెల 9, 10 తారీకుల్లో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత కార్యక్రమంలో భాగంగా మారెళ్ళ పిహెచ్‌సిలో డాక్టర్ బి.మధు శంకర్ వైద్యాధి కారి గర్భవతులను ఉచితంగా పరీక్ష చేసి మం దులు పంపిణీ చేశారు. 35 మందిని పరీక్షిం చారు. ప్రతి ఒక్కరూ కూడా పోషకాహారాన్ని రెగ్యులర్‌గా తీసుకోవాలని ఆయన సూచిం చారు. ప్రతి గర్భవతి రక్తహీనత గురి కాకుండా చూసుకోవాలని ప్రభుత్వం అందించే ఐరన్ మాత్రలు అంగన్వాడీలు వారిచే పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు అదేవిధంగా కాన్పు లో ఏదైనా సమస్యలు ఉంటే గర్భవతిగా ఉన్నప్పుడు తప్పనిసరిగా బీపీ, ఎత్తు, బరువు, ప్రతినెలా కూడా యూరిన్ టెస్ట్, రక్త పరీక్ష రక్తం శాతం వంటి పరీక్షలు అన్నీ కూడా ను పిహెచ్చి మారేళ్ళలో ఉచితంగా చేస్తున్నామని తప్పనిసరిగా వచ్చి పరీక్షించుకోవాలని కోరారు. అదేవిధంగా వారి బ్లడ్ గ్రూపు, హెచ్ఐవి, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి ఉచితంగా ఈ పరీక్షలు కూడా చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కెవి రాజు, హెల్త్ సూపర్వైజర్స్ సిహెచ్ నాగేశ్వరరావు, ఏ.అంజమ్మ, ఆశాలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: డిఆర్ఓ

సూర్యా ప్రతినిధి బాపట్ల: ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో పి జి ఆర్ ఎస్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమమునకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల రూపంలో వారి సమస్యలను డిఆర్ఓని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 135 అర్జీలు నమోదయ్యాయి. పి జి ఆర్ ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏప్రిల్ 1న పి4 కార్యక్రమంలో భాగంగా చిన్నగంజాం మండలం, కొత్తగొల్లపాలెం కు సీఎం విచ్చేసిన సందర్భంలో అక్కడ 5 కుటుంబాలు అడిగిన గ్యాస్ కనెక్షన్ల కు సంబంధించి సోమవారం పి జి ఆర్ ఎస్ హాల్లో బాపట్ల, ఎల్ పి జి అసోసియేషన్ ద్వారా 5 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు, గ్యాస్ స్టవ్ లు, రెగ్యులేటర్, సిలిండర్ లను డిఆర్ఓ అందజేశారు. జిల్లాలో రెవెన్యూ శాఖలో పెండింగ్ ఉన్న కోర్టు కేసులకు వెంటనే కౌంటర్లు దాఖలు చేయాలని డిఆర్ఓ వీక్షణ సమావేశం ద్వారా రెవెన్యూ డివిజన్ అధికారులకు, తహసిల్దార్లకు సూచించారు. కేసులకు కోర్టు తీర్పు వెలుబడిన వెంటనే వాటిని అమలు చేయాలని తెలిపారు. 2023- 2024 సంవత్సరంనకు సంబంధించిన కోర్టు కేసుల్లో కౌంటర్ వేయని వాటికి 3 నెలల్లోపు కౌంటర్ దాఖలు చేయాలన్నారు. కౌంటల్ విషయంలో శ్రద్ధ వహించాలని అన్నారు. కౌంటర్లు సకాలంలో వేయని ఎడల వారిపై ఆలస్య రుసుమును కోర్టులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పొదిలి పర్యటనను జయప్రదం చేద్దాం



పామూరు, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు అండగా మాజీ సీఎం జగన్ బుధవారం పొదిలికి రానున్నారని ఈ పర్యటనను విజయవంతం చేయాలని పామూరు మండల వైసిపి అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనల మేరకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, అభిమానులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గట్ల విజయభాస్కర్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, శ్రీరామ శ్రీనివాసులు, షేక్ నాయబ్ పాల్గొన్నారు.



## షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకున్న విద్యార్థులు

మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక షైనింగ్ స్టార్స్ అవార్డులు (ప్రతిభ అవార్డులు) బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం చేతుల మీదుగా అవార్డులు అందుకున్న శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు కె.సుమిత్ర, కె.వాసవి, కె.కీర్తన, బి.ఆశ్రిత, బి.నందిని ప్రతి విద్యార్థికి రూ.20వేలు చెక్, ప్రశంసా పత్రం, మెడల్ బహుకరించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్ తెలిపారు.

## యోగాతో ఆరోగ్యం పదిలం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని యోగా ట్రైనర్ వి పోలయ్య అన్నారు సోమవారం స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉన్నత విద్యా శాఖ అధికారి ఉత్తర్వు లను అనుసరించి జూన్ 21 వతేది అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కళాశాలలో యోగ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ సందర్భంగా యోగా మాస్టర్ వి పోలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. టి. సి రవి చంద్ర కుమార్, ఎన్ సీ సీ ఆఫీసర్ కె బాలగురవయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్. దాసు, అర్ధ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్. కె.భాస్కర రావు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్. బుజ్జిబాబు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్ లారీ చక్రాల మధ్య నలిగిన బాలుడు

అద్దంకి, మేజర్‌న్యూస్: కంటైనర్ లారీ చక్రాల మధ్య బాలుడు నలిగి దుర్మరణం చెందిన సంఘటన నామ్ రహదారిపై పోతురాజు గండి వద్ద సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. సీఐ ఏ.సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామానికి చెందిన ముద్దపాటి రాజేష్, ఈ ఏడాది పదో తరగతి లో చేరాల్సి ఉంది. సోమవారం ఉదయం గ్రామంలో తెలిసిన వారి ద్విచక్రవాహనం తీసుకుని అద్దంకి వస్తున్నాడు. పోతురాజుగండి ప్రాంతానికి చేరుకునే సరికి పక్కనే వెళుతున్న కంటెయినర్ లారీని అధిగమించే క్రమంలో బాలుడు ద్విచక్రవాహనం లారీకి తగిలింది. ద్విచక్రవాహనం హ్యాండిల్ లారీ కమ్మీలో ఇరుక్కోవటంతో పది ఆడుగుల దూరం ద్విచక్రవాహనం తోపాటు బాలుడ్ని ఈడ్చుకెళ్లింది. పట్టుకోల్పోయిన బాలుడు లారీ వెనుక చక్రాల మధ్యలో పడి నలిగాడు. తీవ్రంగా గాయపడటంతో సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. ప్రమాదం నుంచి బాలుడ్ని తప్పించేందుకు స్థానికులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. విషయం తెలుసుకున్న సీఐ ఏ.సుబ్బరాజు రంగ ప్రవేశం చేశాడు. బాలుడి ఆచూకీ కోసం ప్రయత్నించారు. ఇంతలో ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై అద్దంకి వచ్చిన బాలుడి ఆచూకీ కోసం బంధువులు విచారిస్తున్న కుటుంబ సభ్యులు పోతురాజుగండి వద్ద జరిగిన ప్రమాదంలో బాలుడి మృతదేహం చూసి గుండెలు బాదుకున్నారు. మృతదేహానికి శవపంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి తల్లి, సోదరి ఉన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

## పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసిన రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : బాపట్ల పట్టణం నరాలశెట్టి వారిపాలెంలో ని రామాలయం గుడి దగ్గర పిల్లలకు బండ్రెడ్డి రజని నోట్ బుక్స్, పెన్స్ అంద చేశారు. పిల్లలకు స్కూల్స్ ప్రారంభమవుతున్న తరుణంలో స్కూల్‌కి వెళ్లి బాగా చదువుకోవాలి ఆని క్రమశిక్షణ అలవరచుకోవాలని రజని తెలియజేశారు. తెలియచేసారు. కార్యక్రమంలో సామ్రాజ్యం, ఆదిలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

## వాడరేవులో ఆర్వోప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వాడరేవులో నూతనంగా నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ కలసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓడరేవు గ్రామానికి జలజీవన్ మిషన్ కింద కోటి 20 లక్షల రూపాయలని మంజూరు చేశామన్నారు. అందులో భాగంగా ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా జరిగిందన్నారు. సందర్భంగా స్థానిక ప్రజలు విద్యుత్ వోల్టేజ్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా విద్యుత్ ఏఈతో మాట్లాడి సమస్యను త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, వాడరేవు గ్రామ పార్టీ అధ్యక్షులు బందు గురవయ్య, గ్రామ నాయకులు పిక్కి నారాయణ, శీను, రామకృష్ణ, చిన్న, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేశినేని సుబ్బారావు, అనుచరులను అరెస్టు చేయాలి



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో కురిచేడు గ్రామంలోని మాదిగసామాజిక వర్గానికిచెందిన దళితుడైన బరిగెల రూతు బాబుపై జరిగిన దాడిలో పరమటవీరాయపాలెం గ్రామ కమ్మ సామాజిక వర్గానికిచెందిన కేసినేని సుబ్బారావు అనుచరులను అరెస్టు చేయాలని కోరుతూ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కురిచేడు ఎమ్మార్పీఎస్ నాయకులు కంభపాటి జోసఫ్ అధ్యక్షతన స్థానిక ఎమ్మార్వో రజిని కుమారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్యవేదిక ర్యాలీగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తమ దళిత వర్గానికి చెందిన రూతూ బాబుకు న్యాయం చేయాలని, దాడి చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ కన్వీనర్ గర్నెపూడి ప్రేమ్ కుమార్, యంఆర్‌పియస్ దండోరా రాష్ట్ర అధ్యక్షులు గుంటు పోలయ్య మాదిగ, నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పుకళాకారుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్, మాజీ సర్పంచ్ పాపయ్య, విహెచ్‌పియస్ నాయకులు కె.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర సాధనకు కృషి చేయాలి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాజంలో ప్రతిఒక్కరు యోగాసనాలు అలవాటు చేసుకుని సంపూర్ణ ఆరోగ్యం పొందాలని, యోగాంధ్ర నిర్మించడానికి కృషిచేయాలని పలువురు అధికారులు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి యోగా ఉపయోగాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి సిఎస్ పురం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా వలన ఎటువంటి వ్యాధులు రాకుండా మంచి ఆరోగ్యం పొందవచ్చని ప్రతిఒక్కరు దినసరి కార్యక్రమంలో యోగాసనాలు తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ కె.వాణి, మండల ఇఓపిఆర్డీ రమణయ్య, మండల పరిషత్ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, వైద్యసిబ్బంది, సచివాలయంల సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో షైనింగ్ స్టార్ అవార్డ్స్ ప్రధానం





సూర్యా ప్రతినిధి బాపట్ల: భావి భారత పౌరులుగా ఐఏఎస్, ఐపీఎస్, శాస్త్రవేత్తలు, వైద్యులు వంటి ఉన్నతమైన ఉద్యోగాలను సాధించే దిశగా విద్యార్థులు ఎదగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. షైనింగ్ స్టార్ 2025 అవార్డుల ప్రదానోత్సవం పండుగ వాతావరణంలో సోమవారం స్థానిక సాయిరాం గార్డెన్స్ కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా, మండల స్థాయిలోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందించారు. ప్రతిభావంతులైన పదో తరగతిలో 164 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ లో 36 మంది విద్యార్థులను అధికారులు ఘనంగా సత్కరించారు. మీ అంకితభావం, సమర్పణ, దేశం, రాష్ట్రం అభివృద్ధిలో మున్ముందుకు నడిపించేలా ఉండాలన్నారు. నేటి సమాజానికి దిక్సూచిలా మారాలని, ఆత్మాభిమానంతో ముందుకు వెళ్లాలన్నారు. క్రమశిక్షణతో కష్టపడి చదివితే మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోవచ్చన్నారు. నో డ్రగ్స్ బ్రో అనే నినాదంతో విద్యార్థులు మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులే హీరోలు కావాలన్నారు. ఎనిమిదో తరగతిలో అత్యంత ప్రతిభ కనబరచడంతో ప్రభుత్వం నుంచి ఉపకార వేతనాన్ని పొందానని, ఇలాంటి గుర్తింపు రాలేదన్నారు. అయినప్పటికీ ఉపకారం వేతనం పొందిన స్ఫూర్తితోనే అంచెలంచెలుగా ఎదిగి, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లోనూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆంధ్రప్రదేశ్ టాపర్ గా నిలిచానని తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ప్రతిభా పురస్కారాలు, అవార్డులు ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదవండి, మీకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ విశేషంగా కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యా రంగంలో మార్పులు తెస్తూ విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ అవార్డులు అందిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించడానికి మంచి ప్రణాళికలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ ప్రతిభావంతులను వెలికి తీసి, సమాజం కోసం ప్రయోజకులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, పిల్లలే మీ సంపదగా భావించండి, బాగా చదివించండి మీ భవిష్యత్తు ఆర్థిక పరిస్థితి మారిపోతుందన్నారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రతిభావంతులైన పిల్లలను ప్రోత్సహించడం ద్వారా సమాజానికి గొప్ప వ్యక్తులు వెలుగులోకి వస్తారనే ఉద్దేశంతో షైనింగ్ స్టార్ అవార్డులను ప్రభుత్వం అందజేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, డీఈవో పురుషోత్తం, ఆర్ ఐ ఓ ఆంజనేయులు, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, ఆర్ ఐ ఓ ఆంజనేయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మినేని అరెస్టు శుభపరిమాణం: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిచిన విధంగా మాట్లాడిన సైకోలను అరెస్టు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆందోళనలో చేశారని సైకోలను అరెస్టు చేస్తే స్వతంత్ర సమరయోధులను అరెస్టు చేసిన విధంగా వైకాపా నాయకులు తీరు ఉందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. అమరావతి ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ఉన్నారని ఆ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన సైకోలను పోలీసులు అరెస్టు చేస్తే వైకాపా నాయకులు ఆందోళన చెందుతున్నారని మహిళలను అసభ్యంగా మాట్లాడిన వారిపై జగన్ గానీ ఆ పార్టీ నాయకులు గానీ ఖండించాల్సి ఉంటే కానీ అదేం చేయకుండా ఆ పార్టీ వైసీపీ సైకోలను వెనుక వేసుకొని రావటం వారికి మహిళల పట్ల ఏ విధమైన గౌరవం ఉందో ఇట్టే అర్థమవుతుందని డాక్టర్ లక్ష్మి అన్నారు. పోలీసులు అరెస్టు చేసింది జర్నలిస్ట్ కొమ్మినేనిని కాదని, వేశ్యల రాజధాని అమరావతి అంటూ రాజధాని రైతు మహిళలపై కారుకూతలు కూసిన కొమ్మినేని శ్రీనివాసరావును అని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వ్యాఖ్యానించారు. ఈ చర్యతోనైనా అమరావతిపై రాజకీయ కక్ష ఉన్నవాళ్ళు, ఏం పీకుతారులే అనే స్వభావం ఉన్న కుహనా మేధావులు జాగ్రత్తగా నోళ్ళకు తాళాలు వేయాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హితవు పలికారు.

## ఉన్నత లక్ష్యాలను చేరుకొని ఆదర్శంగా నిలవాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్ న్యూస్: భావి భారత పౌరులుగా ఐఏఎస్, ఐపీఎస్, శాస్త్రవేత్తలు, వైద్యులు వంటి ఉన్నతమైన ఉద్యోగాలను సాధించే దిశగా విద్యార్థులు ఎదగాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. షైనింగ్ స్టార్ 2025 అవార్డుల ప్రదానోత్సవం సోమవారం స్థానిక సాయిరాం గార్డెన్స్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యలో అత్యధిక మార్కు లు సాధించిన జిల్లా, మండల స్థాయిలోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందించారు. ప్రతిభావంతులైన పదో తరగ తిలో 164 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ లో 36 మంది విద్యార్థులను అధికారులు ఘనంగా సత్కరించారు. అమూల్యమైన విద్యార్థుల జీవితం చెడు వ్యసనాలతో పెడదోవ పట్టరాదని, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పడాలని కలెక్టర్ చెప్పారు. మీ అంకితభావం, సమర్పణ, దేశం, రాష్ట్రం అభివృద్ధిలో మున్ముందుకు నడిపించేలా ఉండాలన్నారు. భావి జీవితంలో ఉన్నత పదవులను అలంకరించే స్థాయికి ఎదగాలన్నారు. నేటి సమాజానికి దిక్సూచిలా మారాలని, ఆత్మాభిమానంతో ముందుకు వెళ్లాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని విద్యార్థులు గుర్తించాలి, క్రమశిక్షణతో కష్టపడి చదివితే మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, ఆర్డీవో పి.గ్లోరియా, డీఈవో పురుషోత్తం, ఆర్ఐఓ ఆంజనేయులు, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, ఆర్ఐఓ ఆంజనేయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న విద్యార్థిని నౌషియా షైనింగ్

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో కురిచేడు గ్రామం నందు ఉన్న కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో ఒకేషనల్ జూనియర్ కాలేజ్ యంయల్‌టి గ్రూపు నందు ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థిని షేక్.నౌషియా షైనింగ్‌కు ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా సోమవారం స్టార్ అవార్డ్(ప్రతిభ అవార్డ్)ను అందుకోవడం జరిగింది. షేక్.నౌషియా షైనింగ్ విద్యార్థిని మంచి ప్రతిభను చూపించి ప్రతిభ అవార్డు పొందినందుకు ఆ కేజీబీవీ ప్రిన్సిపాల్ పద్మావతి, బోధనా సిబ్బంది అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి మాట్లాడుతూ తమకు, తమ పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## నిరుపేద కుటుంబానికి సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబంకు మోహిద్దీన్ బేగ్ 25 కేజీలు బియ్యం ,తుమ్మా ఏడుకొండలు సహకారంతో 500/- నగదును అందజేశారు. ఈ కార్యక్రమాలలో గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ , మైనారిటీ నాయకులు, మోహిద్దీన్ బేగ్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ (తాజ్), దమ్మన్నవారి పాలెం మాజీ సర్పంచ్ కాసాని వరప్రసాద్,తుమ్మా ఏడుకొండలు పాల్గొన్నారు

# యోగాతోనే మానసిక ఆనందం: ఎంపిడివో బ్రహ్మయ్య

కొమరోలు, మేజర్‌న్యూస్: యోగాతోనే మానసిక ఆనందం సాధ్యమవుతుందని ప్రధానంగా ఉద్యోగులకు శారీరక మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని సోమవారం కొమరోలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు మారుతున్న సమాజంలో తీవ్ర ఒత్తిడి మధ్య అనారోగ్యం పాలవుతున్న ప్రస్తుత తరుణంలో, యోగా ద్వారానే మానసిక శారీరక ఒత్తిడి నుంచి ఉపశమనం లభించేలా యోగ ఉపయోగపడు తుందని, అందుకే ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం యోగాంధ్రా సర్వేను నిర్వహిస్తూ యోగ శిక్షణ ను మండల




కేంద్రంలో నిర్వహించి, అనంతరం గ్రామాలలో నిర్వహించడం జరిగిందని, నేడు ర్యాలీని నిర్వహించి అవగాహన పరచడం కూడా జరుగుతుందని తెలియజేశారు. ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా పాల్గొనేలా అవగాహనపరిచి పోటీలు నిర్వహించటం యోగ పట్ల ఆసక్తులను చేయటం యోగ ప్రాముఖ్యతను యోగా వల్ల పొందే మేలులను వివరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. యోగా వల్ల మానసిక శారీరక ఒత్తిడిని అధిగమించటమే కాకు ండా ఫిట్నెస్‌తో పాటు ఆరోగ్యకరంగా ఉంటామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, వీఆర్వోలు రమణారావు, పాండు, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, పొదుపు మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## డిఎస్పీని సన్మానించిన తిరువీధుల

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల డిఎస్పి గోగినేని రామాంజనేయులు ఏఎస్‌పిగా పదోన్నతి పొందిన సమాచారం తెలుసుకొని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలి పారు రాష్ట్ర తెదేపా నాయకుడు, యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షు లు తిరువీధుల శంకర్ ప్రసాద్, రాష్ట్ర తెదేపా నాయకుడు మానకొండ వరప్రసాద్, మందపాటి ఆంధ్రయ. ఈ సందర్భంగా తిరువీధుల మాట్లాడుతూ బాపట్ల డిఎస్పీగా ఎంతో నైపుణ్యతతో ఉన్నత సేవలు అందించారని కొనియాడారు.



## స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని చీరాల ఆర్డీవో కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మాల కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్బముగా వర్చు వల్‌గా సీఎం చంద్రబాబు నాయుడు ముందుగా అన్ని నియోజకవర్గాల్లో వీటిని ప్రారంభించారు. నియోజకవర్గం లోని అభివృద్ధి పనులు జరుగుతున్న తీరుపై వివిధ శాఖ అధికారులతో ఎమ్మెల్యే మాలకొండయ్య సమీక్ష జరిపారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తాసిల్దార్ గోపికృష్ణ, కమిషనర్ అబ్దుల్ రషీద్, ఎంపీడీవో శివ సుబ్ర హ్మణ్యం, ఏపీఎం మధుసూదన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యకరమైన జీవితం సాధ్యం




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. తర్లుపాడు బస్టాండ్ సెంటర్‌లో యోగాంధ్రపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు అనంతరం తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగ సాధన చేస్తే ఆరోగ్య కరమైన జీవితం సాధ్యమవుతుందని యోగ అనేది శరీర, మనస్సు, ఆత్మను కలపడానికి ఒక ఆధ్యాత్మిక సాధన. ఇది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును ప్రోత్సహిస్తుంది. యోగ ద్వారా శరీరానికి వ్యాయామం, మనసుకు శాంతి లభిస్తుంది అని పేర్కొన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలందరిని భాగస్వాములను చేసేందుకు పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయ సిబ్బందులతో కలిసి అవగాహన కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వర రెడ్డి, ఎపియం రమేష్, తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మిరెడ్డి, విఆర్ఓ శివకాశీ, యన్ఆర్‌జిఎస్ టీఏలు మహేష్, కాశీ, శివారెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిరోజు యోగాతో ఆరోగ్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: యోగాను దినచర్య ఎంచుకొని ప్రతి రోజు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా ఉత్సవాలలో భాగంగా కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయం నుంచి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సెంటర్ లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవం జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కర్లపాలెం మండల కేంద్రంలో 3 వేల మందితో యోగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత, సీసీ రాఘవ, సూపర్వైజర్ ఈసాకు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఈఆర్ఓ జాన్సన్ కోరారు. దర్శి తహశిల్దార్ కార్యాలయం నందు అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం ను సోమవారం నిర్వహించారు. తహసీల్దార్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని తెలిపి ఉన్నారు. అలాగే మరణించిన వారిని ఫారం-7 ద్వారా తొలగించాలని, చిరునామా మార్పు అయినవారు వారు ఫారం-8 ద్వారా అప్లై చేయాలని తెలిపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు టి.దేవ ప్రసాద్, అఫ్రోజ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పుల్లలచెరువు సత్యనారాయణ, మారెళ్ళ వెంకటేశ్వర్లు, టి బాబూరావు, మాడపాకుల శ్రీనివాసరావు, యస్.పౌలేసు, పి.చిరంజీవి పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఇంచార్జి దద్దాల

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని వేశపోగు గురవయ్య - ఎస్తేరమ్మ కుమార్తె వర్షిని పుష్పాలంకరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని చిన్నారిని దీవించారు. ఈ సందర్భంగా దుశ్శాలువతో ఇంచార్జి దద్దాల నారాయణని వైసీపీ నాయకులను



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, సాంబశివరెడ్డి మోర ఆంజనేయులు రెడ్డి, గంట జయరామిరెడ్డి గుంటక రమణారెడ్డి, ఆలా శివ యాదవ్, షేక్ మౌలాలి, మల్లికార్జున రెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, కటికల వెంకటరత్నం, జుటిక సునీల్, వేసుపోగు కృపారావు, మల్లెల దానియల్, తప్పెట అనిత, మల్లెల సాలమ్మ, మల్లెల వెలుగొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగాభ్యాసంతో మానసిక వికాసం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: యోగాబ్యాసంతో మానసిక వికాసం, జీవన శైలి మారుతుందని టీడీపీ పార్టీ యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలంలోని నల్లమోతువారిపాలెం సచివాలయం వద్ద యోగఆంధ్ర -2025 లో భాగంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ అందరికి యోగాతో ఆరోగ్యం చేకూరాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లోకి తీసుకొచ్చి అధికారులు ప్రజలు యోగ శిక్షణ ఇవ్వడం అభినందించతగ్గ విషయమన్నారు . ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లి చిన్న, గరిగంటి శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మదన గోపాలుడి ఆలయంలో అన్నదానం



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వెలసి ఉన్న శ్రీ మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని రియల్టర్ ఆకుపాటి రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో దద్దాల

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని నీలకంఠపురం గ్రామంలో కదిరి బ్రహ్మనాయుడు - గిరి కుమార్తే కదిరి దుర్గ పుష్పాలంకరణ వేడుకకు వైయస్ఆర్ సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, మోర ఆంజనేయులు రెడ్డి, మోర సాంబశివరెడ్డి గుంటక రమణారెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి కటికల వెంకటరత్నం తోకల బాలకృష్ణ రామిరెడ్డి, రుద్రపాటి సాల్మన్ రాజు, గంటా జయరామిరెడ్డి, గంట చెన్నారెడ్డి, ఆలా శివ యాదవ్, గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్ ,గోసుల రాఘవరెడ్డి, కాటినేని కృష్ణ, కాటినేని ఏడుకొండలు నారాయణ, కలికాయి మోర లక్ష్మీరెడ్డి, కొండపు రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మల్లెల వెలుగొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## హైవెండు హైస్కూల్ విద్యార్థినికి ప్రతిభా పురస్కారం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎస్ఎస్సి 2025 పరీక్షా ఫలితాలలో అద్భుత రీతిలో రాణించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన గ్రామీణ ప్రాంత ప్రతిభావంతులు కర్లపాలెం హై వెండ్ స్కూల్ విద్యార్థులు కావూరి తేజస్విని (569), బత్తుల యమున (565) రాష్ట్రస్థాయి ప్రతిభ పురస్కారాలకు ఎంపిక అయినట్లు డైరెక్టర్ పెదమల్లు ఉదయ చంద్రరావు తెలిపారు. ప్రతిభ అవార్డులకు ఎంపికైన కావూరి తేజస్విని , బత్తుల యమునలకు ఒక్కొక్కరికి రూ 20 వేల రూపాయలు నగదు పారితోషి కం, జ్ఞాపిక , సర్టిఫికెట్ లను బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగసేన నరేంద్రవర్మ, మాల కొండయ్య గార్ల చేతుల మీదుగా ప్రధానం చేశారు.

సూర్య
www.suryaa.com



# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి: వైసిపి కన్వీనర్ పిన్నిక




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులు సాగుచేసిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోతే రైతులకు ఇంకా ఆత్మహత్యలు తప్పవని మండల వైసిపీ కన్వీనర్ పిన్నిక శ్రీనివాసులు వెల్లడించారు సోమవారం సాయంత్రం పంగులూరి వారి పాలెం తన నివాసంలో రైతన్నకు అండగా జగనన్న పోరుబాట చలో పొదిలి ఈ నెల 11వ తేదీన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నట్లు ఆయన తెలిపారు అయితే గత ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతన్నకు అండగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు నష్టం జరగకుండా గత రైతులు సాగు చేసిన పొగాకు శనగ పంటకు రైతులు చేసిన పంటకు తగిన మూల్యం రైతుకు మేలు చేకూర్చిందని మరోసారి గుర్తు చేశారు అయితే ఈ ప్రభుత్వం వచ్చి ఏడాదిలోనే రైతుల పాలిట శాపంగా మారి కనీసం రైతులకు కూడా గిట్టుబాటు ధర కల్పించకపోవడం సిగ్గుచేటుగా ఉందని కొండేపి నియోజకవర్గం ప్రజలు అధిక శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని మరోసారి గుర్తు చేశారు కానీ ఈ ప్రభుత్వం రైతులకు పట్ల జాలి దయ లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు గత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి రైతుకు కూడా తెలుగుదేశం పార్టీకి అధిక ఓట్లు వేసినప్పటికీ అధికారం వచ్చి కూడా వేసిన ఓట్ల కూడా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడం దురదృష్టకర మన్నారు. ఇలానే జరిగితే రైతులకు తమ సాగు చేసిన పొగాకు పంటలు గిట్టుబాటు ధర కల్పించక పోవడంతో రైతు తెచ్చుకున్న అప్పులు వడ్డీతో సహా తీర్చలేక ఏమి చేయాలో అర్థం కాక ఎటు పోయే మార్గం లేక ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలు కనిపిస్తాయని ఆయన గుర్తు చేశారు గత ప్రభుత్వం హయాంలో ఎలా ఉంది ఈ ప్రభుత్వం హయాంలో ఎలా ఉందో ఈపాటికి రైతన్నలకు అర్థమైనట్లు మరోసారి గుర్తు చేశారు రైతన్నకు అండగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ఆయన వెంట మనమంతా కలిసి మనిషి ఈనెల 11వ తేదీన చలో పొదిలి రైతన్నకు అండగా జగనన్న పోరుబాటు కార్యక్రమం విజయవంతం చేయుటకు గ్రామాల నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో రైతులను పొదిలికి తీసుకుని రావాలని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం చలో పొదిలి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ పిన్నిక శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బత్తిన మదన్ మనోహర్, జరుగుమల్లి గ్రామ టిడిపి యువ నాయకుడు దుంప అనిల్ కుమార్ రెడ్డి, కొరకోటి వెంకటేశ్వర్లు మాధవ కృష్ణ, జరుగుమల్లి సర్పంచ్ కే పున్నారావు జరుగుమల్లి ఎంపీటీసీ పులి బిక్షాలు, సోషల్ మీడియా ప్రతినిధి పెద్దిరెడ్డి వెంకటేశ్వర్లు, జరుగుమల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఊసా దంపతులను పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సిపిఎం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు రాజ్యలక్ష్మి దంపతులను సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సోమవారం పరామర్శించారు. ఊసా వెంకటేశ్వర్లు కుమారుడు హర్షవర్ధన్ గతగురువారం రాత్రి మృతి చెందిన విషయం విధితమే. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌డి హనీఫ్, రమేష్లు సోమవారం ఊసా వెంకటేశ్వర్లు రాజ్యలక్ష్మి దంపతులను సి.ఎస్.పురం నివాసంలో కలిసి పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, రమేష్, స్థానిక సిపియం నాయకులు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌ను అసభ్యంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని అసభ్య పదజాలంతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు.జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని తెనాలి జగన్ సభకు వచ్చినటువంటి ఒక దుండగుడు పవన్ కళ్యాణ్‌ని నీచంగా తిడుతూ మాట్లాడిన మాటలను జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండిస్తూ దర్శి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారశెట్టి పిచ్చయ్య, టిడిపి టౌన్ అధ్యక్షుడు పుల్లల చెరువు చిన్న, జనసేన పార్టీ మండల నాయకులు పుప్పాల పాపారావు, దర్శి పట్టణ అధ్యక్షులు శాతరాజు కొండయ్య, పసుపులేటి చిరంజీవి జనసేన పార్టీ టిడిపి వీర మహిళలు పాల్గొన్నారు.

## చేనేత కో-ఆపరేటివ్ సొసైటీల పాలక వర్గాలతో సమీక్షా



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో చీరాల నియోజకవర్గంలో ఉన్న చేనేత కో-ఆపరేటివ్ సొసైటీల పాలకవర్గాలతో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కో-ఆపరేటివ్ సొసైటీల నెలకొని ఉన్న సమస్యపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, ఏడి నాగమల్లేశ్వరరావు, సొసైటీ చైర్మన్ ఆకు రాతి ఏడుకొండలు, సజ్జ వెంకటేశ్వర్లు, కాటూరి వెంకటేశ్వర్లు, మునగాల వెంకటేశ్వర్లు, భూసం శ్రీనివాసరావు, కర్ణ లక్ష్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్లో కె.వి.నరసయ్య విద్యార్థుల ప్రతిభ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల విద్యార్థులు యంసెట్ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరచి మంచి ర్యాంకులు సాధించారు.ఇంజనీరింగ్ విభాగంలో జొన్నలగడ్డ జ్యోతి 23027 ర్యాంకు, గోగు మహాలక్ష్మి 48198 ర్యాంకు అదేవిధంగా మెడికల్ విభాగంలో లక్కిపోగు అఖిల 23805 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు విద్యార్థులను కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కళాశాల పియసిు, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, గ్రామస్థులు ప్రత్యేక అభినందలు తెలిపారు.

## సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వర్ణ ఆంధ్ర - 2047 ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది. లాంఛనంగా యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొనడం జరిగింది. పి4పై చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, డిఎల్డివో శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.2,48,672లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన చిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారా యణ స్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 2,48,672 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహ బాబు తెలిపారు. ఈసందర్భంగా పూజాటికెట్లు ద్వారా 1,11,730 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 37,610 శాశ్వత అన్నదాన పథకానికి 65,268 పంచామృత అభిషేకం పూజలకు 22,064 స్వామివారి శ్రీపాదకానుకలకు 12,000 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం మహాప్రా కారం నిర్మాణం పలు అభివృద్ధి పనులను త్వర లో ప్రారంభిం చను న్నట్లు దేవస్థానం అభివృద్ధి పనులకు దాతలు సహకరించాలని ఇఓ తెలి పారు. కార్యక్రమంలో దాతలు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## జమ్ములపాలెంలో దారుణ ఘటన



బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన దోసరి దాసు అనే వ్యక్తి తన భార్య సుభాషినిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. సంఘటన సమాచారం తెలుసుకున్న రూరల్ సిఐ హుటాహుటిన సిబ్బందితో కలిసి జమ్ములపాలెం చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకొని గాయపడిన మహిళను బాపట్ల ఏరియా హాస్పిటల్ తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు జనరల్ హాస్పిటల్ తరలించారు. ఈ సంఘటనలో 80% కాలిన గాయాలతో గుంటూరులో వైద్యం పొందుతున్న మహిళ మృతి చెందినట్లు సిఐ తెలిపారు. మృతి చెందిన వివాహిత కు ఇద్దరు మగ పిల్లల కలరు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తామని సిఐ తెలిపారు. అదేవిధంగా క్షణికావేశంలో భార్యాభర్తల నిర్ణయాలు ఇద్దరు పిల్లలను అనాదులుగా మార్చిందని గ్రామస్తులు ,బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరులకు కన్నీరు తెప్పించింది. భార్య మృత్యుత్తో పోరాడి అసలు బాసగా, భార్యను చంపిన కేసులో భర్త కటకటాల పాలవడం పిల్లలకు శాపంగా మారటంపై పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. క్షణికావేశంలో ఎవరు కూడా ఇలాంటి అగత్యాలకు పాల్పడకూడదని ఈ సంఘటన హెచ్చరికగా నిలిచింది.



## రామకృష్ణ మృతి టిడిపికి తీరని లోటు

**- మాజీ ఎమ్మెల్యే పాపారావు**

దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి నేత ఆకుల రామకృష్ణ మృతి టిడిపికి తీరని లోని మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. మండలంలోని చేరుకుంపాలెంలో టిడిపి నాయకులు ఆకుల వెంకట్రావు సోదరుడు రామకృష్ణ మృతి చెందాగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, బొట్ల కోటేశ్వరరావు, అంబటి గోవిందరెడ్డి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి యువనేత వెంకటరెడ్డి కుమారుని జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు చెరుకుపల్లె తిరుపతిరెడ్డి కుమారుడు,మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి కుమారుడు చిరంజీవి విధ్యాన్స్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొని చిరంజీవి విద్యాన్స్ రెడ్డిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వెంకటరెడ్డి దంపతులకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్థులు, మండలంలోని పలుగ్రామాలకు చెందిన అభిమానులు పాల్గొన్నారు.

# రైఫిల్ షూటింగ్‌లో క్విస్ విద్యార్థుల ప్రతిభ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, క్విస్ హై స్కూల్ విద్యార్థులు రైఫిల్ షూటింగ్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారు. రైఫిల్ ఇండియా ప్రకాశం జిల్లా వారు నిర్వహించిన పదిమీటర్ల ఎయిర్ రైఫిల్, ఎయిర్ పిస్టోల్ షూటింగ్ లో సత్తాచాటారు. అండర్ – 16లో క్విస్ హైస్కూల్ కి చెందిన ఎస్. రీష్మ సాయి భ్రమర రెండో స్థానం కైవసం చేసుకోగా.. వి. నాగ రిషిత మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. అబ్బాయిల కేటగిరిలో బి. అవినాష్ రెడ్డి మూడో స్థానంలో నిలిచాడు. ఇక ఇదే పోటీల్లో అండర్ 21 – కేటగిరిలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో ఏడాది చదువుతున్న సురేందర్ మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. వీరికి ఒంగోలు డీఎస్పీ కిశోర్‌బాబు మెడల్స్, ప్రశంసపత్రాలు అందజేశారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వీరంతా రాష్ట్రస్థాయి షూటింగ్‌లో పోటీ పడనున్నారు. బహుమతులు సాధించిన వారిని అభినందించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. క్విస్ విద్యాసంస్థల్లో చదువుతో పాటు ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ లాంటి వాటికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని వారు ఈసందర్భంగా అన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ హైస్కూల్ ప్రిన్సిపల్ కమలేశ్వరి, హెచ్ వోడీ డాక్టర్ సి.హెచ్. హిమబిందు, ఎస్ సీసీ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# అర్జీలు అందజేసిన వారికి న్యాయం చేస్తాం: జిల్లా ఎస్పీ

**– పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో ఎస్పీకి సమస్యలు విన్నవించుకున్న 36 మంది అర్జీదారులు –**



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: అర్జీలు అందజేసిన ప్రతి ఒక్కరికి సాధ్యమైనంత త్వరలో న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. ప్రజల చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని సోమవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ నిర్వహించారు. కుటుంబ సమస్యలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, భూవివాదాలు ఇతర పలు రకాల సమస్యలను చెప్పుకోవడానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి అర్జీ దారులు విచ్చేశారు. ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి అర్జీలను వేగవంతంగా విచారించి చట్ట పరిధిలో నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులకు తెలిపారు. అర్జీల పై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ ప్రజలకు భరోసా కల్పించారు. ఎస్పీ నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి మొత్తం 36 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బిర్సా ముండా జీవితం ఆదర్శనీయం : శెగ్గెం శ్రీనివాసరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బిర్సా ముండా గిరిజన తెగలొ గొప్ప దేశభక్తి పరుడుగా స్వాతంత్ర సమరయోధులుగా చెప్పుకోవచ్చునని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు అన్నారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించి మాట్లాడుతూ 1875వ సంవత్సరం నవంబర్15న జన్మించారు. 1900వ సంవత్సరంలో అంటే ఒక పాతిక సంవత్సరం మాత్రమే జీవించారు. బిర్సా ముండా బ్రిటిష్ పరిపాలనను వ్యతిరేకించి వారి మీద తిరుగుబాటు ప్రకటించారు. బిర్సాను అరెస్ట్ చేసి జైలులో ఉంచిన సందర్భంలో వారు అ జైల్లోనే చనిపోవడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి వెంకటలక్ష్మి, నంబూరి రమేష్, మేకల పద్మ పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా ప్రతిభ అవార్డులు అందుకున్న గీతాంజలి విద్యార్థులు



పొదిలి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించే పదవ తరగతి షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులను స్థానిక గీతాంజలి విద్యార్థులు పి వెంగళరెడ్డి, టి శ్రావ్య, బి నవీన్ కుమార్లు సోమవారం జిల్లా కలెక్టర్ తమి%శీ% అన్సారియా, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ల చేతుల మీదుగా అందుకున్నారు. షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్న గీతాంజలి విద్యార్థులను గీతాంజలి పాఠశాల చైర్మన్ కే భాగ్యలక్ష్మి, కరస్పాండెంట్ అలేఖ్య ,డైరెక్టర్ దుర్గాప్రసాద్, ప్రజ్వల ,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆన్‌లైన్ మోసాలపై ఎస్ఐ అవగాహన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం (తురకపల్లి) గ్రామంలో సోమవారం ఆన్లైన్ మోసాలపై హనుమంతుని పాడు ఎస్సై కె.మాధవరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరి స్తుంటే వారిని గుర్తించి తగిన సమాచారం పోలీసు సిబ్బందికి అందించాలని గ్రామ శివారులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. సైబర్ క్రైమ్ సెల్ ఫోన్ ద్వారా ఎక్కువ జరుగుతున్నాయని ఆన్లైన్లో లోన్లు ఇప్పిస్తామని ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు గుంచుకొని మోసాలు చేస్తున్నారని వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న సూర్య విద్యార్థిని పి.లారారోజ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి నారా లోకేష్ పదవతరగతి పరీక్షల్లో 500ల మార్కులకు పైగా ఉత్తీర్ణత సాధించిన బాలబాలి కలకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రకటించారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు మున్సిపాలిటీలోని సూర్యా విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన పి.లారా రోజ్ పదవతరగతి పరీక్షల్లో 592/600 మార్కులు సాధించి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా షైనింగ్ అవార్డు, షైనింగ్ మెడల్, రూ.20వేల చెక్కు అందుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన లారాను పాఠశాల డైరెక్టర్ డి.పద్మావతి, పాఠశాల కరస్పాండెంట్ డి.బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## 5వ సచివాలయం పరిధిలో యోగాంధ్ర అవగాహన ర్యాలీ




పొదిలి, మేజర్‌న్యూస్: ఐదవ సచివాలయం పరిధిలో సోమవారం అధికారులు, నాయకులు యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని నగర పంచాయతీ కమిషనర్ కేవిల్ నారాయణరెడ్డి కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, వీఆర్వోలు సుబ్బారెడ్డి ,యాకోబు, అనిల్, ఏఎన్ఎం విజయ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర ర్యాలీ

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్ స్థానిక మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నుంచి యోగాంధ్రా 2025 యోగా ర్యాలీ ప్రధాన వీధిలో యోగ ఆవశ్యకతను గురించి ప్రజలకు వివరిస్తూ యోగాంధ్ర ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ నందు ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి, మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

